
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 11, ఆగష్టు 2024 16 పేజీలు

## మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా మిషన్ పరివర్తన్

### నల్గొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రాములునాయక్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

నల్గొండ జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా మిషన్ పరివర్తన్‌లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలో గల నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో స్పెషల్



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ

16లో...





# రైతు భరోసా.. లేనట్లేనా..?

వివరాలు 9లో..

గుండాల, ప్రభాతవార్త :

చేతిలో చిల్లిగవ్వ లేక విలవిల లాడుతున్న అన్నదాతలను అక్కున చేర్చుకోవడానికి భరోసా ఇవ్వాల్సిన రైతు భరోసా కనుచూపుమేర కని పించడం లేదు. గత ప్రభుత్వం సీజన్‌కు ముందే పెట్టుబడి అందిం చాలనే లక్ష్యంతో ఎకరాకు రూ.5వేల చొప్పున రైతు బంధు నిధుల కింద పంపిణీ చేస్తుండేది. ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు స్థానంలో రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు చేస్తామని, అందుకు అవ సరమైన సంస్కరణలు చేపట్ట డంతో పాటు ఎకరాకు రూ.7,500ల

## పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు

చొప్పున రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇచ్చిన హామీ 8 నెలలు గడిచిపోతున్నా నేటికి కార్యరూపం దాల్చలేదు. సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచిపోతున్నా రైతు భరోసాపై స్పష్టత ఇవ్వకపోతుండడంతో పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను రైతులు ఆశ్రయిస్తున్నారు. జూన్ 21న జరిగిన క్యాబినెట్ సమావేశాల్లో ఉప సంఘాన్ని ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసినా నేటికి అటువైపు పూర్తి స్థాయి నివేదికలు ప్రభుత్వానికి చేరలేదు. ఏర్పాటైన సబ్ కమిటీ సైతం జూలై 15లోపు నివేదిక ఇవ్వాలని, స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా నేటికి రైతు భరోసాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేకపోతుండడంతో అదును దాటి సీజన్ గడిచిపోతున్నా చేతిలో చిల్లిగవ్వలేని బక్కచిక్కిన బక్క రైతులు గుండెలు బాధకుంటున్నారు. ఇదిలా ఉండగా .. 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో 1,83,959 మంది రైతులకు గాను, సుమారుగా రూ.3636.27 కోట్ల రుణాలను రైతులకు పంట రుణాలు ఇవ్వాలని నిర్ధేశించిన కొన్ని బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతూనే ఉన్నారు. కాగా రెండు దఫలుగా ఉమ్మడి జిల్లాలో 3.2కోట్ల మంది రైతులకు రూ.2758.72కోట్ల రుణమాఫీ జరిగింది. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 53,428 రైతులకు గాను సుమారుగా రెండు విడతల్లో రూ.369.62 కోట్ల నిధులను రైతుల అప్పుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. మాఫీ అయిన రైతులకు సకాలంలో పంట రుణాలను రెన్యువల్ చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా నేటికి అనేకమందిరైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు జమ చేసిన తిరిగి



పంట రుణాలు ఇవ్వలేకపోతున్నారన్న ఆరోపణలు బలంగా విని పిస్తున్నాయి. వాస్తవంగా రైతు బంధు స్థానంలో రైతు భరోసా కార్యక్రమాన్ని అధికారం చుట్టిన ప్రభుత్వం జూన్ 29 నుంచి జూలై 04 వరకు 111 పీఏసీఎస్‌ల సారథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి 8965 మంది రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. మెజార్టీ రైతులు పదిఎకరాలలోపు కలిగిన రైతులకే రైతు భరోసా నిధులు మంజూరు చేయాలని స్పష్టంగా క్షేత్రస్థాయిలోని రైతులు కుండబద్దలు కొడుతూ అభిప్రాయాలను వ్యక్తం చేసి నెల రోజులు గడిచిపోతున్నా నేటికి

# క్రీడలపై కొరవడిన ఆసక్తి

2లో..



చదువుకే పరిమితం

వ్యాయామ ఉపాధ్యాయుల కొరత

విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రీడా తరగతులు

ఆటలాడేందుకు సమయమేది అంటున్న విద్యార్థులు

ప్రభాతవార్త, సూర్యాపేట:

విద్యార్థి దశలోనే క్రీడల్లో రాణిస్తే, పెంపొ ందించు కుంటే అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయికి ఎదగవచ్చు. ప్రభుత్వాలు కూడా విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటుంది. చదువులోనే సమయాన్ని వెచ్చిస్తున్న విద్యార్థులు క్రీడలపట్ల అంతగా ఆసక్తి చూపటం లేదు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు అంతగా వినియోగించుకోవడం లేదు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ విద్యార్థులు ఆశించిన స్థాయిలో స్పందించడం లేదు. పాఠశాలల్లో సరిపడా ఆట స్థలాలు లేకపోవడం, వ్యాయామ ఉపాధ్యాయులు కూడా సరిపడా లేకపోవడంతో విద్యార్థులు క్రీడల్లో వెనుకబడిపోతున్నారు. పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు గాను వ్యాయామ పిరియడును కేటాయించారు. సదరు పీరియడ్‌లో విద్యార్థులకు క్రీడలను నేర్పించాలి. వివిధ క్రీడలను వ్యాయామ ఉపాధ్యాయులు ప్రాక్టీస్ చేయించాలి. సరైన క్రీడాస్థలాలలు లేకపోవడంతో విద్యార్థులను క్రీడల్లో వెనుక బడేటట్లు చేస్తుంది.

# పర్యాటకులతో కిటకిటలాడిన నాగార్జునసాగర్



16లో...

నాగార్జునసాగర్ 10 ప్రభాతవార్త

నాగార్జునసాగర్‌కు భారీగా తరలివచ్చిన పర్యాటకులకు భద్రత పరిరక్షణ అంతా పోలీస్ యంత్రాంగమే చేపడుతుండడం హర్షివచదగ్గ విషయం. పర్యాటకులకు కావాల్సిన కనీస సౌకర్యాలను, రెవెన్యూ, మున్సిపల్, వైద్యశాఖ అధికారులు ఏర్పాటు చేయలేదు. అత్యవసర పరిస్థితిలో పర్యాటకులకు ఇబ్బంది తలెత్తినప్పుడు అత్యవసర సేవలు అందించడానికి

# జిల్లాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నేడు డిండికి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్,ఎంపి రఘువీర్ రాక

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



2లో...

# క్రీడలపై కొరవడిన ఆసక్తి

**మొదటి పేజి తరువాయి :**

ప్రతిరోజు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గంటసేపు క్రీడలను నిర్వహించేందుకు గాను ప్రత్యేక పిరియడు నిర్ణయించారు. తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,210 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 5,215 ప్రైవేటు పాఠశాలలు ఉండగా లక్షల సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు మాత్రం తక్కువ సంఖ్యలో ఉండడంతో విద్యార్థులు క్రీడల్లో వెనుకబడి పోతున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఆట స్థలాలు సరిగా లేవు. దీంతో విద్యార్థులు క్రీడల పట్ల అంతగా ఆసక్తి చూపడం లేదు. బాల్యంలో ఆటలు ఆడితేనే ఆరోగ్యంగా ఉంటారు. నల్గొండ జిల్లాలో 1483 ప్రభుత్వ పాఠశాలు, సూర్యాపేట జిల్లాలో 1266 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 729 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలకు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వ్యాయామ ఉపాధ్యాయులు లేరు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 5,215 ప్రైవేటు పాఠశాలలు ఉండగా 3,782 పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవు. ఈ క్రమంలో విద్యార్థులు క్రీడల్లో రాణించటం ఎంత మేరకు సాధ్యపడుతుందో అర్థం అవుతుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యకు పరిమితమైన విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించలేకపోతున్నారు. చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాల్సి న విద్యార్థులు పలు కారణాలతో క్రీడల్లో రాణించలేకపోతున్నారు. వ్యాయామ విద్యకు ప్రభుత్వము పెద్దపీట వేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. ముఖ్యమైన రోజుల్లోనే క్రీడలను నిర్వహిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నప్పుడు ప్రాక్టీస్ చేయడం తప్ప మిగిలిన రోజుల్లో క్రీడలపై శ్రద్ధ చూపకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. గ్రామాల్లో గత ప్రభుత్వము ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలకు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. సరైన నిర్వహణ లేక క్రీడాకారులు ఉపయోగించుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి.

# పత్తి పైరులో రసం పీల్చే పురుగులను నివారించాలి

*మేళ్లచెరువు ఆగష్టు 10 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పత్తి పైరులో రసం పీల్చే పురుగులను నివారించాలని కోరారు. పురుగుల నివారణకు, కాండానికి బొట్టు పెట్టే పద్ధతిలో నివారించాలని, పేనుబంక, పచ్చదోమ తెల్లదోమ ఆశించి పైరును నష్టపరుస్తున్నా ్నయని దీనిని నివారించేందుకు రోలింగ్‌స్టమ్ అప్లికేటర్ సాయంతో పత్తి కాండానికి మధ్యభాగాన ఒక అంగుళం మేర మం దు పూసే విధానాన్ని అవలంబించాలన్నారు. పంట విత్తిన 20 రోజులకొకసారి మొత్తంమీద 3 సార్లు మోనో క్రోటోఫాస్, ఇమిడాక్లోప్రిడ్ మందులను కాండానికి పూ యాలన్నారు. పత్తిపైరులో మెగ్నీషియం లోపం వల్ల ఆకులు ఎండిపోతున్నాయని, దీనిని నివారించేందుకు లీటర్ నీటిలో 3 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్‌ను కలిపి ప త్తి మొక్కలపై పిచికారీ చేస్తే మెగ్నీషియం లోపంను నివారించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జిల్లాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :**

*డిండి, ఆగష్టు 10,ప్రభాతవార్త*

ఎస్ఎల్ఐబిసి టన్నెల్, ఎస్ఎల్‌బిసి క్రింద ఆయకట్టు మొత్తం రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి ఆ ప్రాజెక్టు కిందవున్న రిజర్వాయర్ కెనాల్‌ను పూర్తి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. శనివారం డిండి మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఆదివారం జిల్లాకు చెందిన ఇరిగేషన్ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఇరిగేషన్‌శాఖ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ తదితరులతో సమీక్షా సమావేశం ఉంటుందన్నారు. ఈమేరకు అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ ఎస్ఎస్‌బిసిని రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు నల్గొండ జిల్లాను నిర్లక్ష్యం చేసి ఎడారిగా మార్చిందన్నారు. ఈసందర్భంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం నల్గొండ జిల్లా ఇరిగేషన్‌శాఖ మంత్రి ప్రజాప్రతినిధులు అందరూ కలిసి యుద్ధ ప్రాతిపదికన రెండున్నర సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల లోపల ఎస్ఎల్‌బిసి మొత్తం పూర్తిచేసి నల్గొండ జిల్లా సాగునీరు అందించాలని లక్ష్యాన్ని పెట్టుకున్నారన్నారు. అదేవిధంగా శివన్నగూడెం, చింతగూడెం దగ్గర ఫౌండేషన్ చేసి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ రెండు సంవత్సరాల లోపల పూర్తి చేస్తామని హామీ ఇచ్చి 10 సంవత్సరాలలో అక్కడక్కడ రిజర్వాయర్లు కట్టి కాంట్రాక్టుల కొరకు నీటిలభ్యత ఎక్కడి నుంచి తీసుకోవాలని నిర్ణయం కూడా జరగకుండా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిగా నిర్లక్ష్యం చేసినారని, గతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు దాని గురించి మాట్లాడలేదని విమర్శించారు. ప్రభుత్వంలో ఉన్న కేసిఆర్ నిర్ణయం తీసుకోలేదు, ఇక్కడ ఉన్నది బలహీనమైన నాయకత్వం అక్కడ మోనోబలి నాయకత్వం అని ఈసందర్భంగా తెలిపారు. ప్రాజెక్టులు రెండు కూడా నల్గొండ జిల్లాకు సాగునీరు అందించేటువంటి దాదాపు మూడున్నర లక్షల నిరంధించే డిండి లిఫ్ట్ ఇరిగేషన్ దాదాపు నాలుగు లక్షల పైచిలుకు నీరు అందించే ఎస్ఎల్‌బిసి సుమారుగా ఏడు లేదా ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే రెండు ప్రాజెక్టులను టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే బాలునాయక్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి రాగానే ఇరిగేషన్ శాఖ మంత్రి రెండు



ప్రాజెక్టులు సమంగా చేసుకుని యుద్ధ ప్రాతిపదికన రాబోయే మూడు సంవత్సరాల్లో పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలని ఆలోచనతోటి ఈరోజు ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖ మినిస్టర్ ప్రతి నియోజకవర్గాల వారీగా సమీక్ష నిర్వహిస్తూ ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఎస్ఎల్‌బిసి డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌తోపాటుగా దేవరకొండ నియోజకవర్గంలో చిన్నచిన్న లిఫ్టు చందంపేట, పీఏ పల్లి,నేరేడుకొమ్ము మండలాల్లో ఉన్న ఐదు లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరైనవని, అవి కొన్ని పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. కొన్ని స్టార్ట్ అయినాయి కాబట్టి వాటిని కూడా పూర్తి చేయాలని నూతనంగా రెండు చిన్న లిఫ్టులు ఇరిగేషన్ అవసరం ఉన్నాయని, వాటిని కూడా మంత్రితో మాట్లాడి ఆదివారం రోజు నాలుగు గంటలకు సాగునీటి ప్రాజెక్టు పైన సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. డిండి ప్రాజెక్టు కింద ఐబిలో పోయిన భూములు అట్టి రైతులు హక్కులు కోల్పోయి ఎన్నో సంవత్సరాలుగా కలెక్టర్ కార్యాలయం చుట్టూ కోర్టుల చుట్టూ తిరిగినారని, కలెక్టర్, మినిస్టర్ సమక్షంలో మాట్లాడి పట్టాలు ఇచ్చే విధంగా సమస్యను పరిష్కారం అయ్యేటట్లు చేస్తామని తెలిపారు. డిండిలో మూడు కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు సిసి రోడ్డు మధ్యలో డివైడర్, ఐబి ట్యాంక్ నుంచి అంగడి బజార్ మీదుగా అగ్రికల్చర్ ఫామ్ వరకు రోడ్డు వేసేందుకు జీవో వచ్చిందని, ఒక నెల లోపల ఫౌండేషన్ వేసి పనులు చేపడుతామని ఈసందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, డిఎస్పి గిరిబాబు, సిఐ సురేష్, ఎస్ఐ రాజు, ఇరిగేషన్ డిఇ ప్రభాకర్, ఏఈ ఫయాజ్, గడ్డమీది సాయి, ఖలీమ్, శైలేష్, వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మణ్, ఉమర్, వేణు, షబ్బీర్, బాలయ్య పాల్గొన్నారు.

# పాఠశాలకు బెంచీల వితరణ

*దమ్మపేట,ఏజెన్సీ,ఆగష్టు ,10,ప్రభాతవార్త*



మండల పరిధిలోని దురదపాడు పాఠశాలకు చేతన స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనువడు తుమ్మల వల్లభనేని హితేష్ బెంచీలను వితరణగా అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హితేష్ మాట్లాడుతూ తన తాతాగారి వలె సేవా కార్యక్రమాలు చేయాలని అలోచన రావటంతో తల్లి తండ్రులకు తెలిపాపని వారి అశీర్వదంతో చేతన స్వచ్ఛంద సంస్థ ప్రారంభించానన్నారు. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమలు నిర్వహించటం జరుగు తుందన్నారు. అందులో భాగంగానే నేడు దురదపాడు పాఠశాలకు విధ్యార్ధిని, విధ్యార్ధులకు చదువుకునే విధంగా పాఠశాల ప్రధానఉపాధ్యాయురాలు సున్నం నాగమణిఎమ్ఇవో లక్ష్మి, గ్రామస్తుల సమక్షంలో బెంచీలను వితరణగా అందించటం జరిగిందన్నారు. ఎమ్ఇవో లక్ష్మి, గ్రామ పెద్దలు చిన్న వయస్సులోనే సేవా కార్యక్రమాలు చేస్తున్నా హితేష్‌ను అభినందిస్తు, యువత హితేష్‌ను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేయటానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు హితేష్‌ను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిపి సోయం ప్రసాద్, కె.వి.సత్యన్నారాయణ, కొయ్యల అచ్యుతరావు, యర్ర వసంతం, కాసానిప్రసాద్, రాజేష్, మంగేశ్వరావు, పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.రమేష్, మస్తాన్ వలి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

## దమ్మపేటలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

*దమ్మపేట, ఆగష్టు 10 ప్రభాతవార్త:*

క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌లకు తాకట్టుపెట్టే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. శనివారం రెండు సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటలో కేంద్ర తీరును నిరశిస్తూ కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, ఎఐపికెఎంఎస్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాములు మాట్లాడుతూ గత నెల పార్లమెంట్‌లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌గా ఉందన్నారు. సామాన్యులపై 30వేల







కోట్లు పన్నుల బారం విధిస్తే సంపన్నులకు మాత్రం రూ.29వేల కోట్లు రాయితీలు ఇచ్చారన్నారు. ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం వాటిని ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడబీకారన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు ఏమీ లేవన్నారు. నాడు విదేశీ పాలకులు దేశం విడిచి పోవాలని క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని నేడు కూడా కేంద్ర బిజెపి పాలన వెళ్లగొట్టాలని, రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి ప్రభాకర్, నూపా భాస్కర్, పోతుగంటి లక్ష్మణ్, నరిరికంటి నాగేశ్వరరావు, కురసం ముత్యాలరావు, వగ్గెల ప్రసాద్, వండూరి వీరబాబు, రామారావు, రమేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిజి ఎంట్రన్స్‌లో వికెడివి విద్యార్థిని ప్రతిభ

*అశ్వారావుపేట రూరల్, ఆగష్టు 10 ప్రభాతవార్త:*



పిజి ఎంట్రన్స్ ప్రవేశ పరీక్షల్లో అశ్వారావుపేట వికెడివిఎస్ రాజు డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినిని మంచి ప్రతిభ కనబర్చింది. స్థానిక వికెడివి కళాశాలలో ఇంటర్ పైపిసి, డిగ్రీ బిజెడ్‌సి చదువుతున్న జంజునూరి ప్రవళిక కెమిస్ట్రీ విభాగంగా ఇటీవల పిజి ఎంట్రన్స్ పరీక్ష వ్రాసింది. కాగా శనివారం విడుదల కాబడిన ఈ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రవళిక 20వ ర్యాంక్ సాధించింది. కళాశాలకు చెందిన విద్యార్థిని మంచి ర్యాంక్ సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ప్రవళికకు శుభాకాంక్షలు తెలిపారు.

# తుమ్మల మనవడు హితేష్ ఆధ్వర్యంలో దురదపాడు పాఠశాలకు బెంచీల ఏర్పాటు

*దమ్మపేట, ఆగష్టు 10 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనవడు హితేష్ ఆధ్వర్యంలో మండలంలోని దురదపాడు ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా బెంచీలను ఏర్పాటు చేశారు.

# యువతని, విద్యార్థులను దేశభక్తులుగా మార్చడమే లక్ష్యం

: బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పట్టణం కపిల్

*బీబీనగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త*

భారతీయ జనతా యువమోర్చా మండల శాఖ అధ్యక్షులు కాసగోని వంశీగౌడ్ ఆధ్వర్యంలో శనివారం హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా మండల కేంద్రంలోని డా॥ బాబు జగ్జీవన్‌రావు విగ్రహాన్ని శుభ్రం చేసి పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపే మేరకు ఈ విగ్రహ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. యువతలో, విద్యార్థుల్లో దేశక్తి పెంపొందించి జాతీయవాదులుగా మార్చి దేశ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. నేటి నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు వివిధ గ్రామాల్లోని స్వతంత్ర సమరయోధుల విగ్రహాల శుద్దీకరణ, భారీ తిరంగ యాత్రలు మండలంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రజలని దేశభక్తులుగా మార్చడమే లక్ష్యంగా హర్ ఘర్ తిరంగా యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు హర్ ఘర్ తిరంగా యాంత్ర జిల్లా కన్వీనర్ భువనగిరి సదానందం, బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇంచార్జీ ముక్కెర్ల గణేష్, మండల నాయకులు కోతి ప్రదీప్, పంజాల వంశీ, గణేష్‌రెడ్డి, దినేష్ తదితరులున్నారు.

# పైపు లైన్ ద్వారా సాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

*చౌటుప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సి పాలిటీలోని లింగోజిగూడెంలో నెలకొన్న నీటి ఎద్దడిని పైపులైన ద్వారా నీటి తరలింపు చేపట్టి పంటలను కాపాడాలని కోరుతూ ఆ గ్రామ రైతులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పైపులైన్ ద్వారా నీటిని తరలించి పంటలను కాపాడాలని శనివారం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడి సుమారు 200 ఎకరాల్లో నార్లు ఎండిపోతున్నాయన్నారు. పిల్లాయిపల్లి కాలువ ద్వారా నీటిని తరలించి నారు మళ్లను కాపాడాలన్నారు. త్వరిత గతిన పైపులైన్ వేసి నారుమళ్లను కాపాడాలని ఫోన్ ద్వారా నీటి పారుదల శాఖా అధికారులకు ఆదేశాలు జారీ



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు బిఎన్.రెడ్డి, కౌన్సిలర్ బండమీది మల్లేశం, ఎర్రగోని లింగస్వామి తదితరులున్నారు.

## జమీలాపేటలో వయనాడ్ వరద బాధితులకు రైతు సంఘం ఆధ్వర్యంలో నిధి సేకరణ

*బీబీనగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం జమీలాపేట గ్రామంలో శనివారం రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వయనాడ్ వరద బాధితుల సహాయార్థం నిధి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాక రాయద్రి కోమటిరెడ్డి చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి భారీగా వరదలు వచ్చి పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వయనాడ్ ప్రాంతంలోని ఇండ్లను ముంచెత్తితే ఇల్లు మొత్తం నేలమట్టమై ఆస్తినష్టం తో పాటు వందలాది మంది ప్రాణనష్టం జరిగిందన్నారు. ఈ ఘటనపై అనేక మంది స్పందించి ఆర్థిక సహాకారాన్ని అందిస్తూ తమ ఉదారత్వాన్ని చాటుకున్నారన్నారు. జమీలాపేట గ్రామంలోని ప్రజల సహకారంతో సేకరించిన రూ.5770లను వరద బాదితులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, నాయకులు చినాల నర్సింహా, కదారి నాగరాజు, అనరాసి కార్తీక్, ఊకుట్ల శ్రీనివాస్, గిరి, మెట్టు పవన్ తదితరులున్నారు.

## గౌడ సంఘం భవన నిర్మాణ పనులు చేపట్టాలి

*చౌటుప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలో అసంపూర్తిగా మిగిలిపోయిన గౌడ సంఘం భవన నిర్మాణ పనులను ఈ నెల 29న తిరిగి పున నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్ పేర్కొ న్నారు. గౌడ సంఘం సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంద్రాగస్టు వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని సమావేశం తీర్మాణించింది. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, ఉపాధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, శెవ్వగోని వెంకటేశంగౌడ్, సహాయ కార్యదర్శి మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తోర్పునూరి బాబు, కోశాధికారి ఉప్పాగుల రమేష్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి చెరుకు లింగస్వామి, బొడిగె బాలక్రిష్ణ, వర్కాల పాండు, టి.శ్రీను, వర్కాల రవి, చెరుకు సత్యనారాయణ, ఊడుగు ఇస్తారి, పాలకుర్ల స్వామి, మారుపాకల సైదులు, చింతకింది గాంధీ, బొంగు రమేష్, టి.పెద్ద మల్లేశం, కాసుల వెంకటేశం, ఉప్పాగుల శ్రీశైలం తదితరులున్నారు.

# లింగోజిగూడెంలో హర్ ఘర్ తిరంగా యాత్ర

*చౌటుప్పల్, ఆగస్టు 10 ప్రభాతవార్త*

78వ స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకలను పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా శనివారం లింగోజిగూడెంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని పుష్పా ర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూడల భిక్షం, రామనగోని శంకర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, మిర్యాల రవి, కదారి ఐలయ్య, కొండాపురం దుర్గయ్య, పర్నె అంజిరెడ్డి, బాతరాజు ప్రవీణ్, బాతరాజు లింగస్వామి, ఎర్రగోని శ్రీను, బాతరాజు గణేష్, బారతాజు శివశంకర్, పర్నె మహేశ్వర్‌రెడ్డి, ఎర్ర నర్సింహా, బోసి కృష్ణ, ఎర్రగోని సత్యనారాయణ, పోలెపల్లి భాస్కర్ తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

*నేరేడుచర్ల ఆగష్టు 10 ప్రభాతవార్త*



నేరేడుచర్లకు చెందిన ఆర్.లక్ష్మినారాయణ అను వ్యక్తి నల్లగొండ ప్రభుత్వాసుప త్రిలో శనివారం మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్ తెలిపారు. చికిత్స చికిత్స కోసం ఆస్పత్రిలో చేరినపుడు లక్ష్మినారాయణగా పేరు నమోదు చేసుకున్నాడని, గత నెల 23న మిర్యాలగూడ ఆస్పత్రిలో చేరగా, అక్కడ నుండి నల్లగొండ ఏరియా ఆస్పత్రికి పంపినట్లు తెలిపారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. ఆయన కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధువుల వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని మార్చురి గదిలో ఉంచినట్లు తెలిపారు. తెలిసినవారు ఉంటే నల్లగొండ ఏరియా ఆస్పత్రిలోగానీ, నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లోకానీ సంప్రదించాలని కోరారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

*కొండమల్లేపల్లి, ఆగష్టు 10 ప్రభాతవార్త:*



గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డు సెంట్రల్ బ్యాంక్ వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన గంటెల చంద్రయ్య(55)ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మరణించినట్లు తెలిపారు. మృతుని కుమారుడు గంటెల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యుత్ షాక్‌కు గురై ఎద్దు మృతి

*రామన్నపేట, ఆగష్టు10 ప్రభాతవార్త*



మండలంలోని వెల్లంకి గ్రామ రైతు పర్నె నర్సిరెడ్డికి చెందిన కోడెద్దు (ఎద్దు) శనివారం విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. పొలంలో మేత మేస్తూ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మెను తాకడంతో విద్యుత్‌షాక్ కొట్టడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ 60వేల వరకు ఉంటుందని రైతు తెలుపగా, సంఘటనా స్థలానికి విద్యుత్, పశుసంవర్ధక శాఖ అధికారులు సందర్శించి పంచనామా నిర్వహించారు.

# రొయ్యల వాహనం బోల్తా

-రొయ్యల ట్రేలను ఎత్తుకెళ్లిన స్థానికులు



**కోదాడ ప్రభాతవార్త:** మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో గల చెరువు వద్ద జాతీయ రహదారిపై విజయవాడ నుండి హైదరాబాద్ రొయ్యల లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడటంతో రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రొయ్యల వాహనం బోల్తా పడినట్లు స్థానికులకు తెలియడంతో పెద్ద ఎత్తున వాహనం వద్దకు చేరుకొని రొయ్యలను ట్రేలను ఎత్తుకొని వెళ్లారు. హైవే పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# పెన్సింగ్‌కు నోచని ట్రాన్స్‌ఫార్మర్‌లు

*నడిగూడెం,ఆగష్టు10, ప్రభాతవార్త :*

మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు పెన్సింగ్‌కు నోచుకోకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గృహ, వ్యవసాయ సంబంధం అయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను రహదారుల పక్కనే ఏర్పాటు చేశారు. పెన్సింగ్ లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. యేండ్ల తరబడి పెన్సింగ్ ఏర్పాటు చేయడంలో పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. విద్యుత్ ఘాతానికి పశువులు మృతిచెందుతున్నాయి. వేసవికాలంలో మండలంలోని పలు గ్రామాలలో మేతకు వెళ్లిన పశువులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లకు తగిలి విద్యుత్‌ఘాతానికి మృతిచెందడంతో రైతులు నష్టపోయారు. విద్యుత్ శాఖ అధికారులు పెన్సింగ్ ఏర్పాటు చేసే విషయంలో తాము ఏమీ చేయ లేమంటున్నారు. ప్రభుత్వం నుంచి పెన్సింగ్ ఏర్పాటుకు సంబంధించిన మెటీరియల్ రాకపోవడంతో అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రమాదాలు పెరుగుతూ వస్తున్నాయి. నడిగూడెం, సిరిపురం, వల్లాపురం, రామచంద్రాపురం, రామాపురం, తదితర గ్రామాలలో రహ



దారుల పక్కనే పెన్సింగ్ లేకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు దర్శన మిస్తున్నాయి. ప్రస్తుతం వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మురంగా సాగు తున్నాయి. రైతులు పొలాలోకి వెళ్ళి వస్తుంటారు. పెన్సింగ్ లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రయాణికులు ముప్పు తిప్పలు

*మునగాల ప్రభాతవార్త:*



రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి ప్రయాణికులు ముప్పు తిప్పలు ఎదుర్కొంటున్న సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే మునగాల నుండి గణపవరం వైపు వెళ్లే రహదారి పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పనులు



కొనసాగించడంతో బురదమయంగా చేరి రహదారిపై పోసిన పోత మట్టితో వాహనాలు దిగబడి తప్పని తిప్పలు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు వ్యవ సాయానికి పనులు సాగుతున్న తరుణంలో కూలీలు, వ్యవసాయదారులు పంట పొలాలకు వెళ్ళని పరిస్థితి దాపురించింది. ఇదిలా ఉంటే చేసే పనులు సైతం నాసిరకంగా చేస్తూ తొందర పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు కంటి చూపుగా కూడా రాకపోవడంతో కాంట్రాక్టర్ చేసిందే రాజ్యం అవుతుంది. పనుల పర్యవేక్షణ కరువైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పనుల్లో నాణ్యత కల్పించే విధంగా చూడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. రహదారి ఇబ్బందులు తొలగించాలని కోరారు.

## ప్రమాదకరంగా మారిన గుంటలు

*నడిగూడెం,ఆగష్టు10, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన నడిగూడెం నుంచి బరాకత్‌గూడెం గ్రామానికి వెళ్లే రహదారి సాగర్ ఎడమ కాలువ సమీపంలో రహదారిపై గుంతలు పడడంతో ప్రయాణం ప్రమాదకరంగా తయారైంది. తెలియని వారు దగ్గరికి వచ్చేంత వరకు గుంతలు కనిపించడం లేదు. దీంతో గుంతల్లో గుద్దుకుని కింద పడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ద్విచక్రవాహనచోదకులతో పాటు భారీ వాహనచోదకులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. నాలుగైదు గుంటలు ఒకే చోట రహదారిపై పడడంతో ప్రయాణం ఆందోళనకరంగా తయారైంది. నిత్యం ఈ రహదారిగుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ప్రధాన రహదారి కావడంతో రద్దీగా ఉంటుంది. కోదాడ, మునగాల, సూర్యాపేటతో పాటు మండలంలోని 15 గ్రామాలకు ఈ రహదారి గూండానే వాహనాలు ప్రయాణిస్తున్నాయి. గుంతల మరమ్మత్తులు



జరిపించినప్పటికి, వర్షాలకు తిరిగి యధాస్థితికి చేరుకున్నాయి. మరిన్ని ప్రమాదాలు చోటు చేసుకోక ముందే అధికారులు స్పందించి గుంతల మరమ్మత్తులు జరిపించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## మండలంలో శ్రీవరి సాగు

*నడిగూడెం,ఆగష్టు10, ప్రభాతవార్త :*



మండలంలో శ్రీవరి సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతో ఎక్కువ శాతం మంది రైతులు శ్రీవరి సాగుకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా రామా పురం, రత్నవరం, వల్లాపురం, సిరిపురం, తదితర గ్రామాలలో శ్రీవరిసాగు కొన సాగుతోంది. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందవచ్చునని రైతులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా కూలీలతో పనిలేకుండా పోయింది. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో, వ్యవసాయ కూలీల కొరత తీవ్రంగా ఉంది. శ్రీవరి సాగు పద్ధతిలో విత్తనాలను వెదజల్లే పద్ధతిని అవలంభించడంతో తక్కువ సమయంలో వ్యవసాయ పనులు పూర్తి చేసుకునే అవకాశం కలిగింది. వ్యవసాయ అధికారులు కూడా ఈ పద్ధతిపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ప్రతి సంవత్సరం వానాకాలం యాసంగి సీజన్‌లలో శ్రీవరి సాగు చేసే ఎకరాల సంఖ్య పెరుగుతుంది. మండలంలో ప్రతి సంవత్సరం ఈ పద్ధతిలో వరిసాగు చేసే రైతుల సంఖ్య పెరుగుతూ వస్తుంది.

## అనాధాశ్రమంలో జన్మదిన వేడుకలు

*కోదాడ ప్రభాతవార్త:*



స్తానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధాశ్రమంలో మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తన కుమారుని జన్మదిన వేడుకలను శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లి తండ్రి లేని అనాధ పిల్లల మధ్య తన కుమారుడు బైరవ రుద్ర జన్మదిన వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆశ్రమ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కోదాడ వార్త



## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలి

*చివ్వెంల ప్రభాతవార్త:*



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలని ధనుక ఎస్ఎంఈ జె.శంకర్, కేవీకే సైంటిస్ట్ నరేష్ అన్నారు. శనివారం చివ్వెంలా మండల పరిధిలోని తిరుమలగిరిలో దనుక కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతులకు ఒక్కరోజు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యఅతిధులుగా మాట్లాడుతూ.. రత్తైఉలు పంట పొలాలకు ఆశించే చీడ పీడలను త్వరితగతిన గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి అన్నారు. ప్రతి రైతు పండించే పంటలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. ధనుక కంపెనీ ఆధ్వర్యంలో అందించే మోర్టార్, కెంప, మైకోర్, గోడివ సూపర్ తదితర మందుల పనితీరుపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులను శాలువాలతో పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పవన్, ఏ.కిరణ్, డీజీఎం సునిల్ కుమార్, ఏఎస్ఎం సాంబ శివరావు, ఎస్‌ఓ పి.నవీన్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరేణి ఎత్తిపోతల పథకం నీటి విడుదల





*మునగాల ప్రభాతవార్త:* మండల పరిధిలోని కొక్కిరేణిలో (ఏల్ 30-31) ఎత్తిపోతల పథకం చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు నీటి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఎత్తిపోతల పథకం కింద రైతులు అందరూ సమిష్టిగా నీటిని వినియోగించుకోవాలని వారన్నారు. విడుదల చేసిన నీటిని సాగు త్రాగునీటి కోసం ఉపయోగించు కోవాలని వారన్నారు. వృధా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారు ఏఈ నరసింహామూర్తి, మాజీ చైర్మన్ పోటు లక్ష్మయ్య, మాజీ సర్పంచులు సారెడ్డి సైదిరెడ్డి, రావులపెంట వెంకన్న, మేకల నాగేశ్వరావు, రైతులు నందిగామ సైదులు, పోటు అశోక్ కుమార్, ఎన్.చంద్రయ్య, బండి.లచ్చయ్య, సైదులు, వెంకయ్య, నారాయణ, వెంకటయ్య, లచ్చిరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మునగాలలో విద్యుత్ అంతరాయం

*మునగాల ప్రభాతవార్త:* మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతారం ఉన్నట్లు ఏఈ వికాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టేషన్‌లో మరమ్మత్తుల ఇండస్ట్రియల్ ఫీడర్ మరమ్మత్తులు చేపట్టేందుకు అంతరాయం ఉన్నట్లు చెప్పారు. దీన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నిలిచిపోయిన టూరిజం లాంచిలు




### నిరాశలో సాగర్ సందర్శకులు
### తెలంగాణ టూరిజానికి ఆదాయానికి గండి
### ఆంధ్ర టూరిజం లాంచిల రాకపోకలు

**నాగార్జునసాగర్ 10 ప్రభాతవార్త** నాగార్జునసాగర్ నుండి నాగార్జున కొండకు పర్యాటకులను తీసుకువెళ్లే తెలంగాణ టూరిజం లాంచీలను శనివారం నుండి నిలిపివేశారు. దీంతో సాగర్ సందర్శనకు వచ్చిన పర్యాటకులు నాగార్జున కొండను సందర్శించే అవకాశం లేక ఒకవైపు కనీసం జాలి ట్రిప్పులో సాగర్ జలాశయంలో విహరించే అవకాశం లేక మరోవైపు నిరాశలకు గురయ్యారు. నాగార్జునసాగర్ డ్యాం 26 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేస్తుండడంతో శనివారం నాడు అధిక సంఖ్యలో సాగర్‌ని సందర్శించడానికి పర్యాటకులు వచ్చారు. అయితే శనివారం నాడు ఉన్నతాధికారులు టూరిజం లాంచీలను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చారని స్థానిక బోటింగ్ పాయింట్ అధికారులు లాంచీలను నాగార్జున కొండకు తిప్పకుండా నిలిపివేశారు. సాగర్ డ్యాం జల విన్యాసాలను చూసిన సందర్శకులు లాంచీలో విహరించుకుందామని గంటల తరబడి బోటింగ్ పాయింట్ వద్ద ఎదురుచూశారు. ఎంతసేపటికి తెలంగాణ టూరిజం లాంచీలను అందుబాటులోకి తీసుకరాకపోవడంతో సంబంధిత టూరిజం అధికారులను తిట్టుకుంటూ నిరాశతో వెనుదిరిగారు. అయితే నాగార్జునసాగర్ తెలంగాణ వైపు నుండి నాగార్జున కొండకు వెళ్లే తెలంగాణ టూరిజం లాంచీలను నిలిపివేసిన విషయంలో తెలంగాణ టూరిజం వాటర్ ఫ్లూయిడ్ జనరల్ మేనేజర్ ఇబ్రహీంను వివరణ కోరగా నాగార్జునసాగర్ డ్యాం ఉన్నతాధికారుల నుండి తమకు తెలంగాణ టూరిజం లాంచీలను తాము చెప్పేంత వరకు తిప్పకూడదని శ్రీశైలం నుండి అధిక మొత్తంలో వరదనీరు వస్తున్న కారణంగా పర్యాటకుల భద్రత దృష్ట్యా లాంచీల



రాకపోకలను సాగర్ జలాశయంలో నిలిపివేయాలని తెలిపారని ఈ కారణంగానే కొన్ని రోజుల పాటు తెలంగాణ టూరిజం లాంచీలను సాగర్ జలాశయంలో తిరగకుండా నిలిపివేస్తున్నామని తెలిపారు. తెలంగాణ టూరిజం లాంచీలను నిలిపివేసిన కారణంగా లక్షల రూపాయల్లో తెలంగాణ టూరిజం ఆదాయానికి గండిపడిన పర్యాటకుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అయితే సాగర్ జలాశయంలో తెలంగాణ టూరిజం లాంచీల రాకపోకలు నిలిపివేసిన ఆంధ్ర ప్రాంతం నుండి ఆంధ్రప్రదేశ్ టూరిజం వారు తమ లాంచీలను యధేచ్ఛగా నాగార్జున కొండకు శనివారం నాడు నడిపించడం గమనించదగినది. శని, ఆదివారాలతో పాటు వరుసగా సెలవు దినాలు రావడంతో అధిక సంఖ్యలో పర్యాటకులు సాగర్‌కు వచ్చే అవకాశం ఉంది. ఇటువంటి సమయంలో తెలంగాణ టూరిజం లాంచీలను నిలిపివేయడంపై లోగుట్టు ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు.

## పలువురి కుటుంబాలకు మాజీ జడ్పీటిసి నర్సింహ పరామర్శ

కట్టంగూర్, ఆగస్టు 10,ప్రభాతవార్త



కట్టంగూర్ పట్టణానికి చెందిన మేడి యల్లయ్య,చెవుగోని అభిమన్యు,పిల్లి నర్సమ్మ మృతి చెందాగా టిపిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ వారి మృతదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, సీనియర్ నాయకులు గద్దపాటి దానయ్య,మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు ముక్కా ముల శేఖర్‌యాదవ్,ఊటుక్కూరి శ్రీను,యూత్‌కాంగ్రెస్ నాయకులు మేడి విజయ్‌కుమార్, ఏనుగు సైదులు, యర్కల విజయ్‌గౌడ్ ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి : పెంజర్ల

కట్టంగూర్, ఆగస్టు 10,ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు మేడి ఎల్లయ్య మృతిచెందడంతో ఆ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈసందర్భంగా పెంజర్ల సైదులు మాట్లాడుతూ ఎంతోమంది కార్మికులు ఏండ్లకు ఏండ్లు కూలీలుగా పనిచేస్తూ వృద్ధాప్యంతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కత్తుల శంకర్, సంఘం మండల కమిటీ సభ్యులు ఊట్కూరి మల్లేష్.గదపాటి ఎల్లయ్య,భవన నిర్మాణం కార్మికులు పొగపాటి యాదయ్య, ముసుకు శంకర్. రాంబాబు రామలింగయ్య వెంకటయ్య. కుమారుడు మేడి



శివ. తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు బొల్లెద్దు నర్సింహా, సోషల్ మీడియా కన్వీనర్ గోగు నాగరాజు, సీనియర్ నాయకురాలు ఉప్పుల పెద్దలమ్మ,నాగేశ్వరరావు,అయ్యన్న యాదయ్య పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ నిరుపేదలకు వరం : ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 10:



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం హాలియాలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధి దారులకు అందజేశారు. ఈసందర్భంగా సాగర్ నియోజకవర్గంలోని 6 మండలాల్లో 91 మంది లబ్దిదారులకు 23,37,000 రూపాయల విలువల గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్‌ఎస్ నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, అల్లి పెద్దిరాజు, జిల్లా మున్సిపాల్ కౌన్సిలర్ల సంఘం అద్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, వడ్డే సతీష్‌రెడ్డి, నడ్డి లింగయ్య, అంజాద్‌ఖాన్, అబ్దుల్ హాలీం, జలీల్, బండి రమేష్, మద్దిమడుగు మార్క్, రమావత్ రవినాయక్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగాను విజయవంతం చేయాలి

### ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ



**దేవరకొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త:** ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన బిజెపి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 13 నుండి 15 వరకు ప్రతి ఇంటిపైన జాతీయ తివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి జాతీయ భావన పెంపొందించాలని సూచించారు. 78వ స్వతంత్ర దినోత్స వేడుకలను ప్రతి బూత్‌లో ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. స్వతంత్ర సమరయోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. హర్ ఘర్ తిరంగా ప్రచారం రెండేళ్ళలో జాతీయ ఉద్యమంగా మారిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత కొన్ని ఏళ్లుగా దేశంలో ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి పెరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 15న కూడా ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పబ్బు సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, నేరేడు గొమ్ము ప్రధాన కార్యదర్శి నాగిళ్ళ ఆంజనేయులు, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర బిక్షపతి, చిత్రాల నాగేంద్ర, దర్శనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలకు మాజీ జడ్పీటిసి మాద పరామర్శ

కట్టంగూర్, ఆగస్టు 10,ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన చెవుగోని అభిమాన్యుడు, అంబేద్కర్‌నగర్‌కు చెందిన మేడి ఎల్లయ్య, పిల్లి నర్సమ్మలు మృతిచెందడంతో శనివారం మాజీ జడ్పీటిసి మాద యాదగిరి సందర్శించి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. మాద యాదగిరి వెంట మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, అయితగోని నర్సింహగౌడ్, కొంపెల్లి యాదయ్యగౌడ్, గోశిక అంజన్‌కుమార్, చెరుకు సైదులు,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, కానుగు శ్రీను, ఐతగోని సైదులు,గాదగోని వెంకన్నగౌడ్, కోమటి దశరథ, మద్దెల వెంకన్న, మేడి నాగరాజు, జూనియర్ మైసయ్య,యర్కల సైదులు, మేడి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ పాఠశాలలో హరితహారం

**వెంకటాపూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మొక్కలు ప్రాణులకు జీవనాధారం అని ప్రధానోపాధ్యాయులు ఎండీ. సర్వర్ అహ్మద్ అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠవాల అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు ప్రాణులకు కావాల్సిన ప్రాణవాయువును అందిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం చేస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని ఎండీ. సర్వర్ అహ్మద్ పిలుపునిచ్చారు. విద్యార్థులు నాటిన మొక్కలకు వారి తల్లిదండ్రుల పేర్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు పోలం లక్ష్మీప్రసన్న, పంచాయతీ కార్యదర్శి అనిత, అంగన్‌వాడీ టీచర్ ఎర్రబెల్లి సరోజన, కారోబార్ కార్తీక్, ఆయా భవాని, గ్రామపంచాయతీ సిబ్బంది స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అయితే పాఠశాలలో విద్యార్థుల నమోదుతో పాటు పాఠశాల పరిసరాల పరిశుభ్రతను గ్రామంలో పారిశుద్ధ్య చర్యల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించాలి

...నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి,10ఆగష్టు,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగు నీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను వెంటనే ఆమోదించేవరకు మా పోరాటం కొనసాగుతుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు.శనివారం నాంపల్లిలో ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతాలకు గత ప్రభుత్వ సాగు నీరు అందించి అభివృద్ధి చేయాలని నిర్ణయించినప్పటికీ,రిజర్వాయర్‌లకు సంబందించిన పనులు కొంత మేర జరిగి డిపిఆర్‌ను ఆమోదించకపోవడం,పర్యావరణ అను మతులు తీసుకోవకపోవడం వంటి తప్పిదాలను చేసిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్‌ను ఆమోదించి, అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారిగా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా 15 రోజుల పోరాట కార్యాచరణ




ప్రకటించారు. గ్రామాలవారిగా సంతకాల సేకరణ,మండల కేంద్రాలలో తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా,రిలే దీక్షలు,సంతకాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించడం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటి సభ్యులు కొమ్ము లక్ష్మయ్య,వాసిపాక ముత్తిలింగం, పల్లెటి వెంకటయ్య, ముఖేష్,ఎల్లయ్య,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎన్‌ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంచిల వితరణ

మర్రిగూడ,10ఆగష్టు,ప్రభాతవార్త:




మండలంలోని సరంపేట తండా మాజి సర్పంచ్ రమావత్ నాను నాయక్ కుమారులు అశోక్,కృష్ణ ఆర్‌ఎన్‌ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరంపేటతండాలో,స్థానిక పోలీస్ స్టేషన్‌లో,తహసీల్దార్ కార్యాలయంలో బెంచీలను డొనేట్ చేశారు.పుట్టిన ఊరు ఈ ప్రాంతానికి ఎంతో కొంత తమవంతు సహాయం చేయాలన్న ధృక్పథంతో ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు.భవిష్యత్తులో ఆర్‌ఎన్‌ఎన్ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాంర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమావత్ శ్రీనునాయక్,విజయ్ కుమారన,రెవెన్యూ,పోలీస్ సిబ్బంది శంకర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ నిర్వీర్యం చేసేందుకు మోడి కుట్ర

...బులుగూరి నరసింహ్మా

చింతపల్లి,10ఆగష్టు,ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధిహామీకి 70 వేల కోట్లు మాత్రమే కేటాయించారని,ఉపాధిహామీని నిర్వీర్యం చేసేందుకు మోడి కుట్ర చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బలుగూరి నరసింహ ఆరోపించారు.దేవరకొండ నియోజకవర్గం రైతు భవన్ నిర్మాణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గ్రామీణ ఉపాధిహామి పథకానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ పథకంలో పని చేసే కూలీలకు పని దినాలు పెంచి,రోజు వారి కూలి 700 ఇవ్వాలని,ఇంటి స్థలం,కొత్త రేషన్ కార్డులు,పెన్షన్,తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కోశాధికారి సంబారి శంకర్,మండల అధ్యక్షుడు వింజమూరు నరసింహ,వివిద మండలాల నాయకులు పాల్గొన్నారు.

## జూలూరి సుశీల మృతి బాధాకరం

..కంకణాల వెంకట్‌రెడ్డి



**చింతపల్లి,10ఆగష్టు,ప్రభాతవార్త:** మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన జూలూరు శ్రీధర్ మాతృమూర్తి సుశీల మృతి బాధాకరమని బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి , ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బిఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్థనాచారి, సొసైటీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బిఆర్‌ఎస్ పార్టీ నాయకలు ఉలుపాల పురుషోత్తంరెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్, మర్రు శ్రీనివాస్‌రావు, మర్రు సురేందర్ రావు,మర్రు జనార్థన్‌రావు,రంగారావు,సందె నీరంజన్,గంటెల ఆంజనేయులు,సిమర్ల శంకర్,వీరమల్ల జగదీష్,ఉడుత శంకర్,వలమోని వెంకటయ్య, శివర్ల రాములు,శివర్ల పర్వతాలు, దాసరి మల్లయనయ,పంగ సత్తయ్య, మెండె రాములు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

చౌటుప్పల్, ఆగష్టు 10 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం తూఫ్రాన్‌పేట గ్రామానికి చెందిన లబ్దిదారులకు శనివారం సిఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరు అయిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అద్యక్షులు చెంచల శ్రీనివాస్, గంధం ఆంజనేయులు, మంటిపల్లి రాజు, పరిదం సురేష్, చెంచల మల్లేశం, బాతరాజు నర్సింహా తదితరులున్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల జన్మదిన వేడుకలు

**బీబీనగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త** భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్ యక్రమంలో మాజీ ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, మండల మాజీ రైతు బంధు కన్వీనర్ బొక్క జైపాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం మాజీ అద్యక్షులు మంచాల రవికుమార్, నాయకులు ఆకుల ప్రభాకర్, సంకూరి నాగరాజు, కొలను దేవేందర్‌రెడ్డి, ఆల్వ మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జక్కి నగేష్, గూదె శ్రీశైలం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## వార్త దినపత్రిక 28వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన.సిఐ వెంకటయ్య



**చండూరురూరల్,10ఆగష్టు,ప్రభాతవార్త:** వార్త తెలుగు జాతీయ దినపత్రిక 28వ వార్షికోత్సవ సంచికను శనివారం చండూరు సర్కిల్ సిఐ ఏ. వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం,గుండ్రపల్లి మాజి సర్పంచ్ బూతరాజు ఆంజనేయులు, బొమ్మరబోయిన సైదులు, వార్త జర్నలిస్టులు గంట శ్రీనివాస్,మాదగోని ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ వెంకన్నను సన్మానం

చండూరు,10ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఎన్.వెంకన్నను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంఓల శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మాజి మండల అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్,గుండ్రపల్లి మాజి సర్పంచ్ బూతరాజు ఆంజనేయులు, శిర్ధేపల్లి మాజి ఎంపిటిసి పోలు వెంకట్‌రెడ్డి,కస్తాల మాజి సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమలత సైదులు, దాసరి ఆంజనేయులు,బురకల ఎలక్షన్,తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా అభియాన్

చండూరు,10ఆగష్టు,ప్రభాతవార్త:



హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం చండూరు మున్సిపాలిటీలోని స్వాతంత్ర్యయోధుల విగ్రహాలను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, సముద్రాల వెంకన్న, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపర్తి యాదగిరి,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి, పెర్ల శంకర్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, దోటి శివకుమార్, కటకం నరేష్, రావిరాల శ్రీనివాసులు, చిట్టిపోలు వెంకటేశం, సామా రఘుమారెడ్డి, వెంకన్న, నవీన్, శ్రీకాంత్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే వేముల పరామర్శ





**చిట్యాల రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాసర్ల రాజు, వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి సాయి కుమార్‌లు ఇటీవల వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో గాయపడి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు. అదేవిధంగా మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని ఎల్లయ్య, పిట్టంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడి కృష్ణయ్యలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయా గ్రామాల్లోని బాధితుల నివాసాలకు వెళ్ళి వారిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పలువురు బాధితులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహ, వెలిమినేడు సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్ గౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, నాయకులు ఆవుల యాదయ్య, అంతటి నర్సింహగౌడ్, సామిడి మోహన్‌రెడ్డి, బండ అంజయ్య, దేశబోయిన మల్లమ్మ, బండ కిష్టయ్య, ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, దుబ్బ కుమారస్వామి, దోర్నాల రామచంద్రం, చెరుకు స్వామి, గోపగోని నర్సింహ, గోలి గణేష్, అద్దెల లింగారెడ్డి, బండ లింగస్వామి, బట్టు అయిలేష్, అంతటి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, కాసర్ల నర్సింహ, అరూరి నర్సింహ, చెరుకు రామలింగం, కొంపల్లి వెంకట్‌రెడ్డి, మారగోని యాదయ్య, అన్నెబోయిన రమేష్, చిరగోని శ్రీశైలం, చింతకింది వెంకటేష్, బడే రవి, బుస్సు మధు, అంబాల ప్రవీణ్, నక్కెర్తి శ్రీనివాస్, బుస్సు శ్రీనివాస్, వెంకటేష్, లింగ స్వామి, లోకేష్, మహేష్, రామకృష్ణ, గోలి మహేష్, అంశల సత్య నారాయణ, ఏనుగు సుధాకర్‌రెడ్డి, దేశబోయిన మల్లేష్ పాల్గొన్నారు.




# ప్రజలు నచ్చిన కమ్యూనిస్టు పిట్టల శ్రీనివాస్;చెరుపల్లి సీతారాములు



**రామన్నపేట, ఆగస్టు10 ప్రభాతవార్త** ప్రజలు నచ్చిన కమ్యూనిస్టు కార్యకర్త పిట్టల శ్రీనివాసని సి.పి.యం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతా రాములు అన్నారు. పార్టీ మండల కమిటీ సభ్యుడు పిట్టల శ్రీనివాస్ స్మారకార్ధ ఏర్పాటు చేసిన స్మారక స్థూపాన్ని శనివారం ఆయన ఆవిష్కరించి అనంతరం జరిగిన సంతాప సభలో సీతారాములు మాట్లాడారు. శ్రీనివాస్ చిన్ననాటి నుండి సీ.పి.యం పార్టీకి ఆకర్షితుడై డి.వై.ఎఫ్.ఐ ఉద్యమంలో చురుకుగా పనిచేసి పట్టణ కేంద్రంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు, క్రికెట్ పోటీలు నిర్వహించి యువతను చైతన్య పరచడంలో ముందున్నాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ, ప్రజాసంఘాలు నిర్వహించే అనేక పోరాటాలలో ముందు భాగాన నిలబడి పేదల పక్షాన అలుపులేని పోరాటాలు చేశాడని, రాజకీయాలకతీతంగా అందరితో కలుపుగోలుగా మెలుగుతూ అందరూ మెచ్చిన కమ్యూనిస్టుగా పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. అనతరం శ్రీనివాస్ కుటుంబానికి సి.పి.యం పార్టీ తరుపున 50వేల రూపాయలను ఆర్థిక సహకారంగా అందించారు. ఈ కార్యక్రమంలో పైళ్ళ ఆశయ్య, మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, గాదె నరెందర్, మామిడి వెంకట్‌రెడ్డి, కందుల హనుమంతు, గొరిగె సోములు, కూరెళ్ళ నర్సింహాచారి, వనం ఉపెందర్, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

**చిట్యాల రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మిద్దెల మధుసూదన్‌గౌడ్ తండ్రి మిద్దెల స్వామి గౌడ్ అనారోగ్యంతో వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని శంకర్ భార్య రూపని లక్ష్మికాంతం, గుండాల అంజయ్య అనారోగ్యంతో, బొంగోనిచెర్వు గ్రామానికి చెందిన కట్ట శంకరయ్య, ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. శనివారం ఆగ్రామాల్లోని మృతుల నివాసానికి వెళ్ళి వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహ, వెలిమినేడు సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్ గౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, నాయకులు ఆవుల యాదయ్య, అంతటి నర్సింహగౌడ్, సామిడి మోహన్ రెడ్డి, బండ అంజయ్య, దేశబోయిన మల్లమ్మ, బండ కిష్టయ్య, ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, దుబ్బ కుమారస్వామి, దోర్నాల రామచంద్రం, చెరుకు స్వామి, గోపగోని నర్సింహ, గోలి గణేష్, అద్దెల లింగారెడ్డి, బండ లింగస్వామి, బట్టు



అయిలేష్, అంతటి శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, కాసర్ల నర్సింహ, అరూరి నర్సింహ, చెరుకు రామలింగం, కొంపల్లి వెంకట్‌రెడ్డి, మారగోని యాదయ్య, అన్నెబోయిన రమేష్, చిరగోని శ్రీశైలం, చింతకింది వెంకటేష్, బడే రవి, బుస్సు మధు, అంబాల ప్రవీణ్, నక్కెర్తి శ్రీనివాస్, బుస్సు శ్రీనివాస్, వెంకటేష్, లింగస్వామి, లోకేష్, మహేష్, రామకృష్ణ, గోలి మహేష్, అంశల సత్యనారాయణ, ఏనుగు సుధాకర్‌రెడ్డి, దేశబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన శ్వేత

**రామన్నపేట, ఆగస్టు10 ప్రభాతవార్త**



ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన సిలివేరు శ్వేత ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించింది. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో "లో పవర్ సర్క్యూట్స్ ఫర్ ఎమ్బెడ్ అండ్ వి.ఎల్.ఎస్.ఎల్ అప్లికేషన్స్" అనే అంశంపై ప్రొఫెసర్ నూక శివశంకర్‌రెడ్డి ఆద్వర్యంలో పరిశోధన చేసి ఈ డాక్టరేట్‌ను సాధించింది. గ్రామస్థులు, పలువురు విద్యావేత్తలు శనివారం శ్వేతను అభినందించారు.

# హార్డ్‌వేర్ అండ్ ట్రేడర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

**చిట్యాల రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ బండ లింగస్వామి ఆగ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నవీన్ హార్డ్‌వేర్ అండ్ ట్రేడర్స్ దుకాణాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కొనుగోలుదారులకు నాణ్యమైన వస్తువులను విక్రయించి మన్ననలు పొంది వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

# వెంకన్న మృతదేహానికి ఎమ్మెల్యే వేముల నివాళి

**చిట్యాల రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త** చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల గ్రామానికి చెందిన పామనగుల్ల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం వెంకన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినరసింహ, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచులు జనగాం రవీందర్‌గౌడ్, వడ్డేపల్లి శ్రీశైలం నేత, అద్దెల నర్సిరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మయ్య నేత, గ్రామశాఖ అధ్యక్షుడు చికిలంమెట్ల సైదులు, పానుగుళ్ళ బుచ్చిరాములు, జనగాం అంజయ్య, పానుగుళ్ళ అంజయ్య తదితరులు ఉన్నారు.



# ఈ నెల 30న తొర్రూరులో జరిగే గద్దర్ సభను విజయవంతం చేయండి

**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** గిద్దె గళం గిద్దె రాంనర్సయ్య ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన తొర్రూరు పట్టణ కేంద్రంలో జరిగబోయే గిద్దె గళం గద్దర్ అవార్డ్స్ 2024 సభను ప్రజాస్వామిక వాదులు, ఉద్యమకారులు, విద్యార్థి మేథావులు దళిత బహుజన సంఘాలు కవులు కళాకారులు అందరూ వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం ఆవిష్కరణ చేశారు. అ ఈ కార్యక్రమంలో కళాకారులు రాగుల శంకర్, మార్త రవి, ఈర్ల సాగర్, ఎండీ. రహీమొద్దీన్, కనకం రాజేందర్, రేలా విజయ్, రామంచ సురేష్, బోడ కిషన్, అమ్మపాట తిరుపతి, రేలా కుమార్, గోల్కొండ నరేష్, ఉండ్రాతి భాస్కర్, కామెర దీపక్, మోగిలిచర్ల రాము, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న లక్షల విలువ గల యాబై ఫోన్లను బాధితులకు అందజేత

## డిఎస్పీ శివరాం

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*




సిఈఐఆర్ పోర్టల్ ద్వారా నల్గొండ-2 టౌన్ పరిధిలో గత రెండు నెలలుగా పోగొట్టుకున్న చోరీకి గురైన మొబైల్ ఫోన్లను శనివారం డిఎస్పీ కార్యాలయంలో 5 మంది బాధితులకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నల్గొండ డిఎస్పీ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోయిన లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ అనే వెబ్‌సైట్లో సంబంధిత వివరాలను నమోదు చేయాలని అలాంటి మొబైల్స్‌ను ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ యొక్క ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలు అవగాహన కల్పిస్తున్నామని ఎవరైతే వినియోగదారులు వారి పోయిన మొబైల్ల వివరాలను ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం వల్ల సులువుగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. సిఈఐఆర్ ఎలా పనిచేస్తుంది : కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సిఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ప్రవేశపెట్టింది. ఇందుకోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సిఈఐఆర్.జిఓవి.ఇన్ వెబ్‌సైట్లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్, స్టోలెన్ మొబైల్ లింక్ కనపడుతుంది. దానిపై క్లిక్ చేయాలి పోయిన చరవాణిలోని నంబర్లు, ఐఎంఇఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్ అప్‌లోడ్ చేయాలి. మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా, పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈ-మెయిల్ ఐడి, ఓటిపి కోసం మరో చరవాణి నెంబర్ ఇవ్వాలి. ఇదంతా పూర్తయిన తర్వాత ఒక ఐడి నెంబర్ వస్తుంది. సంబంధిత ఐడి ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. మొబైల్ ఏ కంపెనీ అయినా సిఈఐఆర్ విధానం ద్వారా ఫోన్ పని చేయకుండా చేస్తుంది. చరవాణి దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్‌సైట్లోకి వెళ్లి అన్ బ్లాక్ ఫౌండ్ మొబైల్ అనే లింక్‌పై క్లిక్ చేయాలి. ఐడి నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుంది. చరవాణి పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించాలని సిఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సాంకేతికను ఉపయోగించి మొబైల్ ఫోన్లను వెతికి పట్టుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి 2 టౌన్ ఎస్ఐ నాగరాజు, కానిస్టేబుల్ బాలకోటి, నాగరాజులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ-2 టౌన్ సిఐ డానియల్, ఎస్ఐ నాగరాజు, కానిస్టేబుల్ బాలకోటి, నాగరాజు పాల్గొన్నారు.

# దేవాలయాలు అధ్యాత్మికతకు నిలయాలు

## మాజీ సీఎల్పీ నేత జానా

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 10:*



దేవాలయాలు అద్యాత్మికతకు నిలయాలు అని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం హాలియాలోని శ్రీ స్వయంభూ భక్తాంజ నేయ స్వామి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవర్చు కోవాలన్నారు. అలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహాకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని అలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అంతకు ముందు గ్రామ పురోహితులు, వేద బ్రాహ్మ ణుల వేద మంత్ర ఉచ్చరణచే పూజ కైంకర్యాలు నిర్వహించి యంత్ర శంకుస్థాపన చేశారు. అనంతరం మాజీ సీఎల్పీ నేత జానారెడ్డిని అలయ కమిటీ నిర్వాహాకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, రామాలయ అద్యక్షులు మేడేపల్లి మోహన్‌రావు, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, అంజనేయులు, వెంకట్ నారాయణరెడ్డి, మిట్టపల్లి వాసులు, కౌన్సిలర్లు గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, వర్ర వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, శ్రీనివాస్, వెంకటయ్య, కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, రేపాల వెంకన్న, శ్రీనివాస్, సక్రునాయక్, రమేష్, కర్ణ సాగర్, చెరుపల్లి ముత్యాలు, పూజారులు రమణాచార్యులు, మురళి, వెంకటాచార్యులు పాల్గొన్నారు

# డాక్టరేట్‌తో అంజయ్యకి సముచితం

## మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

*మిర్యాలగూడ, అగస్టు 10 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రావిరాల అంజయ్యకు డాక్టరేట్ సాధించడం గొప్ప విషయమని మిర్యాలగూడఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఎస్సీ ఉద్యోగులసంఘం డివిజన్ అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్ అధ్యక్షత నిర్వహించిన అంజయ్య సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా, కవిగా, రచయితగా సేవలందిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి రావిరాల అంజయ్యకు డాక్టరేట్ అందుకోవడం ద్వారా సముచితస్థానం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దోసపాటి శ్రీనివాస్, సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు, బిసి విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మారం శ్రీనివాస్, రాపోలు పరమేష్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దశరథనాయక్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య, సిహెచ్ గోపయ్య, మట్టయ్య, ఎడ్విన్, సైదులు, కోడిరెక్క శైజల, పేరం దాసు, బలబోయిన దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు 160 మందికి రూ.19 లక్షల విలువైన ఉపకరణాలను అందజేసిన మై హోం సిమెంట్

*మేళ్లచెరువు ఆగస్టు 10 ప్రభాతవార్త*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమలో శనివారం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 160 మంది దివ్యాంగులకు రూ.19 లక్షల విలువైనఉపకరణాలను ఉచితంగా అందజేశారు. 37 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, 31 మందికి వీల్ చైర్లు, 45 మందికి (హియరింగ్) చెవుల మిషన్లు, 46 మందికి హార్ట్ ఆఫిషియల్స్ రిమ్స్, ఒకరికి పోలియో క్లిప్పర్ అందజేశారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన గావించారు. దివ్యాంగులకు ఎల్లపుడు మై హోంఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో పరిశ్రమ వైస్ చైర్మన్ జూపల్లి వినోదరావు, సీనియర్ జనరల్ మేనేజర్ మునగాల రామమోహనరావు, గవర్నమెంట్ ఆఫ్ ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ వి.ఎస్.చౌదరి, మాజీ ఛీఫ్ విజిలెన్స్ కమీషనర్ కె.వి.చౌదరి, టెక్నికల్ డైరెక్టర్ నా రంగ్, శ్రీగురుదేవ్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జగదీష్, ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, ఏజీఎం శ్రీనివాసరావు తోపాటు పరిశ్రమ అధికారులు, ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, దివ్యాంగులు పాల్గొన్నారు.



# తూనికలు కొలతల మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నాగార్జునసాగర్ 10 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని నాగార్జున సాగర్ హిల్ కాలనీలో విజయ విహార్ సెమినార్ హాల్లో శనివారం నాడు తెలంగాణ రాష్ట్రస్థాయి వినియోగదారుల చైతన్య సదస్సు మరియు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ మాజీ చైర్మెన్ జస్టిస్ ఎంఎస్‌కె జైస్వాల్ మరియు తెలంగాణ రాష్ట్ర రేరా చైర్మెన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ ఐఏఎస్ మరియు బ్యూరో ఆఫ్ ఇండియన్ సాండర్ స్టేట్ డైరెక్టర్ పివి శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తూనికలు కొలతల విషయంలో ఏదైనా వస్తువు కొనుగోలు విషయంలో ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ



సందర్భంగా వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కార మార్గాలను తెలియపరిచారు. వినియోగదారుల చట్టాల గురించి వివరంగా తెలియజేశారు. వినియోగదారులు చైతన్యవంతంగా ఉండాలని స్వచ్ఛందంగా పనిచేస్తున్న వినియోగదారుల ఉద్యమకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సొసైటీ నాగార్జునసార్ ఇన్‌చార్జి కోడిమూరి నారాయణ రెడ్డి, పెట్రోల్ బంక్‌లో జరిగే మోసాలు తూనికలు కొలతలు జరిగే మోసాల గురించి వివరించారు. ఆయన వెంట విని యోగ దారుల సంక్షేమ సంఘం నాయకులు కట్ట మనో హర్, పెద్దవూర మండల అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు. ఆదివారం రెండో రోజు జరిగే ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.



# మంత్రి ఉత్తమ్ పర్యటను విజయవంతం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ అగస్టు 10 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లిలో అదివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని మిర్యాలగూడఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఅయన మాట్లాడుతూ అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల రైతుల సౌకర్యార్థం నూతనంగా నిర్మిస్తున్న దున్న పోతుగండి లిఫ్ట్ఇరిగేషన్ పురోగతిపై మంత్రులు నల్లమాద ఉత్తమ్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలన చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సు కోసంచేపడుతున్న ప్రాజెక్ట్ పనుల పురోగతి కోసం వస్తున్న మంత్రుల పర్యటనలో ప్రజలు రైతులు పార్టీలకతీతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుపొదిల శ్రీనివాస్, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాలు అధ్యాత్మికతకు నిలయాలు

**మాజీ సీఎల్పీ నేత జానా**

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 10:*

దేవాలయాలు అద్యాత్మికతకు నిలయాలు అని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం హాలియా లోని శ్రీ స్వయంభూ భక్తాంజ నేయ స్వామి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవర్చు కోవాలన్నారు. అలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహాకారాలు ఎల్లప్పుడు అంద జేస్తానని అలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అంతకు ముందు గ్రామ పురోహితులు, వేద బ్రాహ్మణుల వేద మంత్ర ఉచ్చరణచే పూజ కైంకర్యాలు నిర్వ హించి యంత్ర శంకుస్థాపన చేశారు. అనంతరం మాజీ సీఎల్పీ నేత జానారెడ్డిని అలయ కమిటీ నిర్వాహాకులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, రామాలయ అధ్యక్షులు మేడేపల్లి మోహ న్‌రావు, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, తుమ్మలపల్లి చంద్రశేఖ ర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, నరేం దర్‌రెడ్డి, అంజనేయులు, వెంకట్ నారా యణరెడ్డి, మిట్టపల్లి వాసులు, కౌన్సిలర్లు గౌని సుధారాణి రాజారమేష్‌యాదవ్, వర్ర వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, శ్రీనివాస్, వెంకటయ్య, కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, రేపాల వెంకన్న, శ్రీనివాస్, సక్రునాయక్, రమేష్, కర్ణ సాగర్, చెరుపల్లి ముత్యాలు, పూజారులు రమణాచార్యులు, మురళి, వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# నిస్వార్థ సేవకు చిరునామా.. కోణం ఫౌండేషన్

## ఘనంగా 8వ వార్షికోత్సవ సంబరాలు

## జడ్పీ సిఈఓ యన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 10,ప్రభాతవార్త*

విద్య, వ్యవసాయరంగాలలో శాస్త్ర సాంకేతిక విప్లవాన్ని జోడించి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ కోణం ఫౌండేషన్ నిస్వార్థసేవకు చిరునామాగా నిలిచిందని జిల్లా పరిషత్ సిఈఓ ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి



కొనియాడారు. నల్లగొండ పట్టణంలోని ఐటిటవర్‌లో కోణం ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ సంబరాలను శనివారం ఆయన జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈసందర్భముగా సిఈఓ మాట్లాడుతూ విదేశాల్లోనే కాకుండా మాతృదేశంలో కూడా సొంతంగా ఐటి కంపెనీని నెలకొల్పి అర్హులైన నిరు ద్యోగు లకు ఉపాధి కల్పించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్న సంస్థ వ్యవస్థాపకులు సాందీప్ కోణం ఆలోచనలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. వ్యవసాయంలో రైతులు నేరుగా ఎదు ర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైన 'కల్తీ'ని గుర్తించడుకు కృత్రిమ మేథ దోహదపకాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పి.రఘురామిరెడ్డి మాట్లాడుతూ రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులను సాధించ వచ్చునన్నారు. భారతీయ రైతుల కన్నా అమెరికా, యుకెలలో రసాయనిక ఎరువుల వాడకం ఎక్కువ మోతాదులో ఉందన్నారు. ఎక్కువ మోతాదులో రసాయన ఎరువులు వినియోగించటం ప్రమాదకరం కాదని, ఎక్కువ పాళ్లలో మన రైతు సోదరులు సేంద్రియ ఎరువులను వాడకపోవడమేనని వివరించారు. తెలంగాణలో అత్యధిక విస్తీర్ణంలో వరి సాగుచేస్తున్న జిల్లాగా నల్లగొండకు విస్తృత గుర్తింపు ఉందన్నారు. ఆధునిక పద్ధతులద్వారా పంట అవశేషాలను వినియోగించుకోవటంలో కోణం ఫౌండేషన్ సూచనలు ఎంతో ప్రయోజన కరమైన వన్నారు. జిల్లా విద్యా శాఖాధిగారి బి.భిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులలో ఆంగ్ల భాషనైపుణ్యాలను పెంచేందుకు కోణం పౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ప్రతీక్ పౌండేషన్ సిఈఓ ఎం.వి.గోనారెడ్డి మాట్లాడుతూ సేవా గుణాన్ని తన సంస్కృతిగా అలవరచుకున్న సాంధీప్ ఫౌండేషన్‌ను స్థాపించి తన ప్రాంత అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. కోణం ఫౌండేషన్ వ్యవస్థాపకులు సాందీప్ కోణం మాట్లాడుతూ జీవితాలను, జీవనోపాధులను అద్భుతంగా ఆవిష్కరించేందుకు గడచిన ఎని మిరేళ్లుగా తాము అలుపెరుడని శ్రమ చేస్తున్నామన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో మానవాళి శ్రేయసును కాంక్షిస్తూ వినూత్న ఆవిష్కరణలు చేయడం, కృత్రిమ మేధస్సుతో సామాజిక సవాళ్లకు పరిష్కారాన్ని చూపడమే తన సంస్థ ఏకైక లక్ష్యమన్నారు. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయరంగుపై 'కృషి' పేరుతో విద్యారంగంపై క్రియ' పేరుతో పలు వినూత్న కార్యకమాలను రూపొందించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక)మములో వ్యవసాయశాఖ ఏడీఏ హుస్సేన్ బాబు, జనగనమణ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కొలనుపాక రవికుమార్, సంస్థ ప్రతినిధులు బి.మహేష్, జి.శ్వేత పాల్గొన్నారు. వార్షికోత్సవ సంబరాలలో భాగంగా వేదికపై కేక్ కళ చేసి శుభాకాంక్షలు తెలియచ్చేశారు.

### కోణం 'పయనీర్' అవార్డుల ప్రధానం...

కోణం ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవాకార్యకుమాల్లో భాగస్వాములై ఇతర రైతులకు స్ఫూర్తి దాయకంగా నిలిచిన రైతులు మరెడ్డి జానకిరాంరెడ్డి (ఇస్మాయిల్‌పల్లి), నిమ్మనగోటి రమేష్(అడ్లూరు), మందడి వర్సి రెడ్డి ( అన్నెపర్తి) లకు కోణం 'కృషి' పయనీర్ అవార్డులను ఈ సందర్భముగా ప్రధానం చేశారు. అదే విధంగారామగిరి ఉన్నత పాఠశాల, కట్టంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అన్నెపర్తి 12వ బెటాలియన్ ప్రాథమికోన్నత పాఠశాలలకు కోణం 'క్రియ పయనీర్ అవార్డులను అవార్డులను అందచేసి సత్కరించారు.



# రైతు భరోసా లేనట్లేనా ...?

**మొదటి పేజి తరువాయి :**

గడిచిపోతున్నా నేటికి కార్యరూపం దాల్చకపోవడంతో ప్రస్తుత సీజన్‌లో రైతు భరోసా నిధులు అందుతాయా ..? లేదా అన్న అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి చేతిలో చిల్లిగవ్వలేని అన్నదాతలకు ఆపన్నహస్తం అందించేందుకు ఏ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందో వేచి చూడాల్సిందే.




# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే వేముల వీరేశం

*చిట్యాల రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:*

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో రూ. 5లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వీధిలో సిసి రోడ్లను వేసి సుందరంగా తీర్చిదిద్దు తామన్నారు. అంతకు ముందు ఆగ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశంను ఆగ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మాజీ ఎంపిటిసి దేశబోయిన స్వరూప నర్సింహ, ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, కార్యదర్శి చిరగోని శ్రీశైలం, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బోంతల అంజిరెడ్డి, పాలసంఘం చైర్మన్ మారగోని యాదయ్య, నాయకులు అంతటి నర్సింహగౌడ్, గోలి గణేష్, అంతటి సత్తయ్య, బట్టు ఐలేష్, అద్దెల లింగారెడ్డి, గోలి మహేష్, అంశల సత్యనారాయణ, ఏనుగు సుధాకర్‌రెడ్డి, దేశబోయిన మల్లేష్ పాల్గొన్నారు.



# హాస్టల్ విద్యార్థులకు పాత మెనూ అమలు చేయాలి

*చింతపల్లి, 10ఆగష్టు,ప్రభాతవార్త:*

సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ ధరలు పెంచి పాత మెనూను అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్య దర్శులు రమావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చింతపల్లి చింతపల్లి హాస్టల్‌ను సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్‌కు నాసిరం బియ్యం సరఫరా అవుతున్నాయని, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలేదని ,దుప్పట్లు ,బట్టలు అందించలేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బిసి సంక్షేమ హాస్ట ల్స్‌లో ఉండి విద్యనభ్యసించే విద్యార్థులు అనేక ఇబ్బం దులకు గురి అవుతున్నారని, సంబంధిత అధికారులు హాస్టల్స్‌ను సందర్శించి వారికి సమస్యలు పరిష్కరించాలని,



త్రాగునీరు. టాయిలెట్‌ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేరెళ్లపల్లి జైచరణ్, జల్లెల ఇద్దిరాములు, పొట్ల రాకేష్, గోలి శివ, బొంగరాల శివయ్య, మాతంగి రాజు, లింగస్వామి, ఆంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సెక్యులరిజం ప్రజల గుండెల్లో ఉన్నది

## -ఆర్టీఐ మాజీ జాతీయ కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

రాజ్యాంగంలో సెక్యులరిజం అనే పదాన్ని తీస్తే పోయేది కాదు, ప్రజల గుండెల్లో ఉన్నదని ఆర్‌టిఐ మాజీ జాతీయ కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. శనివారం ఆవాదు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఉన్న శ్రీ సాయి శ్రీనివాసన ఫంక్షన్ హాల్లో 10,11 తేదీల్లో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్న సందర్భంగా ముందుగా రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అన్సారి ఆవిష్కరణ చేశారు. అనంతరం దేశ స్వాతంత్ర ఉద్య మంలో ప్రాణాలు అర్పించిన జాతీయ యోధుల అమర వీరుల చిత్రపటాల ఎగ్జిబిషన్‌ను మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు మీరా చౌదరి అధ్యక్షతన సెమినార్ జరగగా ముఖ్యఅతిధులుగా ఆర్టిఏ మాజీ జాతీయ కమిషనర్ డాక్టర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ.. మైనార్టీలపై జరుగుతన్న అసత్య విద్వేష ప్రచారాలు ఎండగడుతు రాజ్యాంగాన్ని లౌకిక వాదాన్ని, మత సామరస్య విధానాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, రాజ్యాంగ బద్ధ హక్కుల పరిరక్షణకై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఎంఏ రహీం, హవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.అబ్బాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ డాక్టర్ ఎండి.రియాజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఏ.ఇక్బాల్, మీర్ ఖాజా హలీ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్‌కే.లతీఫ్, నాయకులు పాల్గొన్నారు.




# ఆర్ -3 కాలువలో పూడిక తొలగింపు

## - చివరి భూములకు నీరందేలా, గృహాలలోకి నీరు రాకుండా చర్యలు

*నేరేడుచర్ల ఆగష్టు 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణం నుండి ప్రవహిస్తున్న ఆర్ -3 కాలువ ద్వారా చివరి భూములకు నీరందెలా, గృహాలలోకి నీరు రాకుండా కాలువలో పూడిక పనులను ఎన్ఎస్పీ అధికారులు శనివారం చర్యలు చేపట్టారు. ఆర్-3 కాలువ వెంట ఉన్న నిర్మాణాల వలన చెత్తా చెదారం, మురుగు నీరు, వ్యర్థ పదార్థాలు, పిచ్చి మొక్కలతో నిండిఉండటం వలన కాలువ సామర్థ్యం కన్నా తక్కువ నీరు విడుదల చేస్తున్నప్పటికీ గృహాలల్లోకి నీరు ప్రవేశిస్తుంది. గృహాలలోకి నీరు వస్తుందని తక్కువ విడుదల చేయడంతో చివరి భూములకు నీరు అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేరేడుచర్లలో కాలువ సమీపంలోని గృహాలలోకి, వీధుల్లోకి, పంట కాలువల్లోకి కాలువ నీరు ప్రవహిస్తుండటంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ఈనెల 9న అన్ని దినపత్రికలలో కూడా గృహాలలోకి నీరు



వస్తున్న విషయమై వార్త ప్రచురితం కావడంతో స్పందించిన ఎన్ఎస్పీ అధికారులు కాలువలో నీటిని నిలుపుదల చేసి జెసిబితో పూడిక తీత పనులు చేపట్టారు. ఈ పూడికతీత పనులతో నైనా గృహాల్లోకి నీరు రాకుండా కాలువ చివరి భూములకు నీరు అందుతాయని స్థానిక గృహస్తులు, రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## దేవస్థాన పాలక మండలి సభ్యుల నియామకం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 10 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరిలో గల సీతారామచంద్రస్వామి పాలక ధర్మకర్తల మండలి కమిటి నిర్మాణం కొరకు అర్హులైన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవాలని ఈవో గుజ్జుల కొండారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ కమీషనర్ ఆదేశాల మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైనవారు 20 రోజుల్లో సహాయ కమీషనర్, దేవాదాయశాఖ కార్యాలయం నల్లగొండలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

### మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి

*నూతనకల్,10ఆగష్టు,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 2 లక్షల రుణ మాఫీ చేయడం కాంగ్రెస్‌పార్టీకి రేవంత్‌రెడ్డికే సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆగష్టు 15 నాటికి రెండు లక్షల రుణమాఫీని చేసి అమలు చేసి రాష్ట్ర రైతులకు ఆర్థిక భారాన్ని తగ్గించి వారికి అండగా నిలుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, కాంగ్రెస్ పార్టీలో ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరలో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి తెలంగాణ ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఆంజయ్య, నాయకులు జటంగి గణేష్ యాదవ్, ఫజీవుల్లా ,జహంగీర్, సాయి, మహేష్, భూపతి ,తదితరులు పాల్గొన్నారు

## బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం బీఆర్ ఎస్వీ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ జెడ్పిటీసీ చామకూర గోపాల్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ తదితర నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు కటకం వెంకటేష్‌కు కూడా వీరందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## స్మితసబర్వాల్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ మాదిగ డిమాండ్

*నేలకొండపల్లి, ఆగష్టు 10 ప్రభాతవార్త:*



దివ్యాంగుల హక్కులను అపహస్యం చేస్తూ హేళనగా వ్యవహరించిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ మాదిగ డిమాండ్ చేసారు. దివ్యాంగుల హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఆయన చెప్పారు. గత నాలుగు రోజులుగా దివ్యాంగులు చేస్తున్న నిరసనధీక్షల ఆంధోళనను ఖమ్మం సిపి దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు ఆయన చెప్పారు. దివ్యాంగుల ఆత్మ గౌరవంను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి నాలుగవ రోజుకు చేరాయి. దివ్యాంగుల రిజర్వేషన్‌ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసన ధీక్షా ఆంధోళనా శిభిరంను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ మాదిగ, ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్‌శ్రీనివాస్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ నిరసన ధీక్షా శిభిరంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి చిర్రా బిక్షం, సంఘం నాయకులు ఎర్రం రామారావు, పొట్టపింజర కోటేశ్వరరావు, ఏసు, లక్ష్మయ్య, పి.పుల్లయ్య, వెంకన్న, బచ్చలకూరి పుల్లయ్య, ఎం.రవికుమార్, ఎస్‌కే.వాయిద , నాగేశ్వరరావు, నాగయ్య, శ్రీను, చందు, దేవసహాయం, కొరివి వీరన్న, తేజావత్ వెంకట్‌తేజ తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతా

### మేదరి సైదులు

*త్రిపురారం,10ఆగష్టు,ప్రభాతవార్త:*



పేదల పల్లెల సమాగ్రాభివృద్ధి ,సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించి వాటిని ప్రజల్లోకి తీసుకెళతానని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిఆ నియమితులైన మేదరి సైదులు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ నల్గొండ జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా పెరిక మునికుమార్ ప్రకటించిన జిల్లా కమితలో మండలంలోని కంపసాగర్ చెందిన తనను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ప్రసుత్తం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిసునతన్న తనను ఎంతో నమ్మకంతో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించి నిబద్ధత కలిగిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందనేందుకు నిదర్శనమని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*త్రిపురారం,10ఆగష్టు,ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన ఈరబోయిన చంద్రమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని స్థానిక తాజా మాపి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట వలసాని పాల్గొన్నారు.

## ముసాఅలీఖాన్‌కు అరుదైన అవార్డు

*మిర్యాలగూడ, అగస్టు 10 ప్రభాతవార్త*



ప్రముఖ కవి, సాహితీవేత్త, కళాకారుడు, కళాపోషకులు ముసాఅలీఖాన్‌కు అయన చేసే సేవలకు గుర్తింపుగా ఈనెల 11న గౌరవ డాక్టరేట్‌ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం అర్‌కె సాంస్కృతిక ఫౌండేషన్, మనం ఫౌండేషన్ సంయు క్తఅ ధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ అవార్డులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో స్టేజ్, మిమిక్రీఅర్టిస్ట్‌గా, గాయకుడిగా, సామాజిక సేవకుడిగా, సహ నిర్మాతగా వివిధ రంగాల్లో సామాజిక ఉద్యమానికి, సామాజిక మాద్యమాల ద్వారాప్రజా చైతన్య కార్యక్రమాలను అందిస్తున్న అయన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుని అందిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లామిర్యాలగూడ పట్టణానికి చెందిన తాను దోస్తాన్, నాతో నేను రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారన్నారు. కొన్ని దశాబ్దాలుగా అయన అందిస్తున్నసేవలకు వివిధ రకాల అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సినిమా, నాటక, రాజకీయ రంగాల్లోని పలువురుఉన్నత వ్యక్తుల పేరిట నెలకొల్పిన ఎన్నో అవార్డులను అందుకొని అందరీ ప్రశంసలు పొందినట్లు తెలిపారు.

# విజయాంజనేయ స్వామి ఆలయంలో విశేష పూజలు

ప్రభాతవార్త, సూర్యాపేట:



జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీ శ్రీ విజయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు మరింగంటి వరదాచార్యులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆరాధన అభిషేకం అలంకరణ అష్టోత్తర శతనామావళి తదుపరి భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ.. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లే శ్రీ విజయాంజనేయ స్వామివారి దేవస్థానం నందు ఇష్టకామ్యార్థ సిద్ధికై కంకణ ధారణ చేసి 11 రోజులు పాటు ఉదయం 11 ప్రదక్షిణలు చొప్పున ఏకభుక్తిగా చేసినట్లయితే సత్వరమే కోరిన కోరికలు తీరుతాయని ఇక్కడ ప్రసిద్ధి. కోరిన కోర్కెలలో విజయ ప్రాప్తి కలుగుతుంది. కాబట్టి ఇక్కడ స్వామివారిని విజయాంజనేయ స్వామివారిగా కొలుస్తారు. సూర్యాపేటలోని పురాతన ఆలయాల్లో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ విజయాంజనేయ స్వామివారి దేవస్థానంలో ప్రతి మంగళవారం, శనివారం, విశేష పర్వదిన సందర్భాలలో భక్తుల సహకారాలతో ప్రతి కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు ముదుంబై రఘువరన్, ఆచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు మండల రెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగవల్లి దశరథ, కోశాధికారి ఎలమద్ది అశోక్ కుమార్, సభ్యులు జానయ్య, మహిళా భక్తులు గీత బాలనాగమ్మ, స్వప్న, అజిత, మంజుల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుదర్శన జయంతి మహోత్సవం

ప్రభాతవార్త, సూర్యాపేట:



జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వివేష ఉత్సవాలలో భాగంగా శనివారం సుదర్శన జయంతిని పురస్కరించుకొని సుదర్శన మహా యాగాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజామునే స్వామివారికి ప్రత్యేక పంచామృత అభిషేకములు నిర్వహించి శ్రీ సుదర్శన యాగానికి అంకురార్పణ చేశారు. తదనంతరం అగ్ని ప్రతిష్ట నిర్వహించి సుదర్శన మహా యాగం నిర్వహించారు. భక్తులు శ్రావణ శనివారం కావడంతో అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించి తరించారు. ఈ సందర్భంగా శ్రీ సుదర్శన శతక పారాయణం నిర్వహించి మూల మంత్ర హోమాలు నిర్వహించి మహా పూర్ణాహుతి జరిపారు. తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు తదియారాధన అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి, అర్చకులు సంకర్షణాచార్యులు, శ్రీహరిచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, ఉపేంద్ర ఆచార్యులు, ఆండాల్ గోష్టి, బక్తు బృందం, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకట ఫణీంద్ర శర్మ దంపతులు, పాలవరపు రామ్ కుమార్ దంపతులు భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన భక్తులకు వేణు గోపాలాచార్యులు వేద ఆశీస్సులు అందజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రి పనులు పడకేసినట్లేనా...?

**-అర్థాంతరంగా నిలిపివేసిన పనులు**

**-మళ్లీ ప్రారంభించేది ఎప్పుడో**

**-మండల ప్రజలు ఆరోగ్య భాగ్యం కలిగేనా అని గుసగుసలు**

తుంగతుర్తి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):



మండలంలోని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వంద పడకల ఆసుపత్రిగా పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ సమయంలోనే ఉమ్మడి జిల్లా మంత్రుల సహకారంతో ఉద్యమకారుడు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. పనులు చేస్తూ అర్ధాంతరంగా నిలిపివేయడంతో ప్రజలల్లో మళ్లీ మండల కేంద్రానికి నిరాశ మిగులుతుందని వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ఆసుపత్రి పనులకు ఆర్థిక మంత్రిగా ఉన్న హరీష్ రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ప్పటికి కొన్ని అనివార్య కారణాలతో పనులు ప్రారంభించక పోవడంతో మళ్లీ అసెంబ్లీ ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి స్థానిక ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత పనులు ప్రారంభించినప్పటికి సమస్యలతో అర్ధాంతరంగా ఆగిపోయింది. 18నెలలోనే పూర్తి చేయాల్సినటు వంటి పనులు ఆగిపోవడంతోట తుంగతుర్తి ప్రాంతం మళ్లీ వెనకబడినట్లేనని బావిస్తున్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే అయినటు వంటి మందుల సామేల్ చొరవ తీసుకొని పనులు ప్రారంభించేటట్లుగా చూడాలని వేడుకుంటున్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించినప్పటికి తుంగతుర్తి ప్రాంతం వెనబడిందని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తుంగతుర్తిని ప్రత్యేక దృష్టి సారించి తుంగతుర్తి అన్ని విధాల అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నారు.

## ఘనంగా మన్నెం రంజిత్ యాదవ్ జన్మదిన వేడుకలు

పెద్దవూర, ఆగస్టు 10 (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలో బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీమన్నెం రంజిత్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా బీజేపీ నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్ నాయక్, బీజేపీ సీనియర్ నాయకులు చిట్టిమల్ల నరేష్, పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన ఆంజనేయులు, బీ జేవై ఎం యువమోర్చా పెద్దవూర మండల అధ్యక్షుడు ఖమ్మంపాటి రవి, తెప్ప లమడుగు బూత్ అధ్యక్షుడు ఈట ప్రభాక ర్, బీజేపీ మండల నాయకులు తరి నాగయ్య, ఎస్టీ మోర్చా పెద్దవూర మండల ఉపాధ్యక్షుడు దేగావత్ జగన్‌నాయక్, కోమల వెంకట్, పల్లెబోయిన రవీందర్, యాదాల యాదయ్య, ఈరబోయిన రమేష్, ఆంగోతు సేవా నాయక్, రమావత్ సుమన్ నాయక్, తరి నాగయ్య, ఈరబోయిన లక్ష్మయ్య, మన్నెం మల్లేష్, బానావత్ సాయి, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల మహోత్సవం

ప్రభాతవార్త, సూర్యాపేట:



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే శ్రీ ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం సందర్భంగా 25వ వార్డులో కోడి లక్ష్మయ్య నరసమ్మ ఇంటి నుంచి కోడి శివకు తొలి బోనం ఎత్తి అమ్మవారికి పట్టుచీర, పసుపు కుంకుమ, గాజులు, జల బిందెలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు.

# టీఎంజేఎఫ్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలి

**- సభ కరపత్రాలను ఆవిష్కరించిన టీఎంజేఎఫ్ నాయకులు**

**-సమాజంలో ఇప్పటికి దళిత జర్నలిస్టుల పట్ల వివక్షతకొనసాగుతుంది**

తుంగతుర్తి, ఆగస్టు 10 (ప్రభాతవార్త):



ఈనెల 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం(టీఎంజెఎఫ్) రాష్ట్ర ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు కళాశ్రీ ప్రవీణ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. నిత్యం సమస్యల వలయంలో చిక్కుకొని మెరుగైన సమాజం కోసం వార్తలు రాస్తూనే ఉండేవారు జర్నలిస్టులని, అలాంటి జర్నలిస్టులపై దాడులు, బెదిరింపుల జరుగుతున్నాయని, అందులో దళిత జర నలిస్టులపై ఎకు వగా జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని సమాజంలో ఇప్పటికి దళిత జర్నలిస్టుల పట్ల వివక్షత కొనసాగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం స ్పందించి జర్నలిస్టులందరికి ఇంటి స్థలం కేటాయించడంతో పాటు అక్రిడిషన్ కార్డులు, హెల్త్ కార్డు లు ఇవ్వాలని కోరారు. ఇట్టి మహాసభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దనసరి సీతక్క, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని మాదిగ, మాదిగ ఉపకులాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు కొండగడుపుల ఎల్లయ్య, కొండగడుపుల లక్ష్మణ్, జెర్రిపోతుల రాంకుమార్, పాలెపాక రామచంద్రు, మచ్చ నర్సయ్య, బొంకూరి నాగయ్య పాల్గొన్నారు.




# రాజాపేటలో రైతు నవీన్ ఆత్మహత్యాయత్నం

**-పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే యత్నం**
**-తన భూమిని స్మశాన వాటిక చేశారంటూ ఆగ్రహం**
**-పోలీసుల రంగ ప్రవేశంతో తప్పిన ప్రమాదం**

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రానికి చెందిన రైతు కారె నవీన్ శనివారం నడిరోడ్డుపై నిలబడి పెట్రోల్ పోసుకొని, బస్సు ముందుకెళ్లి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి హల్‌చల్ చేశాడు. మండల కేంద్రమైన రాజాపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా రోడ్డుపైన బైఠాయించిన కారె నవీన్ ఒంటిపై అకస్మాత్తుగా పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టెతో నిప్పంటించుకునే ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో సమీపంలో ఉన్న బీర్ల శ్యామ్‌తో పాటు మరికొందరు అగ్గిపెట్టెను లాక్కొని కారె నవీన్ ఒంటిపై నీటిని గుమ్మరించారు. తన పట్టా భూమిలో కొంత భాగం స్మశాన వాటికగా మార్చారని, తనకు న్యాయం జరగడంలేదని ఈ సందర్భంగా నవీన్ తన ఆక్రోశాన్ని వెల్ల గక్కాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఎస్సై నాగుల ఉపేందర్ ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి చేరుకొని కారె నవీన్‌కు నచ్చ చెప్పారు. అదే సమయంలో వచ్చిన ఆర్టీసీ బస్సు ముందు బైఠాయించి చనిపోతానని నవీన్ హెచ్చరించాడు. సుమారు అరగంట పాటు పోలీసులు అక్కడికి చేరుకున్న ప్రజలు నచ్చజెప్పి అదుపులోకి తీసుకున్నారు. తనకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య శరణ్యం అంటూ నవీన్ హెచ్చరించాడు. ఈ విషయంపై పోలీసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన న్యాయం జరగలేదని రైతు నవీన్ అన్నారు. గ్రామ పెద్దలు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ హరిజన మాట్లాడుతూ.. తాతల కాలం నాటి నుండి అదే స్థలం స్మశాన వాటికగా వాడుతున్నామని, ఇటీవల కాలంలో గ్రామ పెద్దలు ఏడు గుంటల స్థలాన్ని స్మశాన వాటికకు తీర్మానం చేశారని, అట్టి ఒప్పనంద పత్రంలో మధ్యకాలంలో కొనుగోలు చేసిన రైతు కారె నవీన్ కుటుంబ సభ్యుల సంతకాలు కూడా ఉన్నాయని, స్మశాన వాటిక హక్కుదారులైన హరిజనులు తెలిపారు.

## ఘనంగా పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని స్వయంభు గణపతి గుడిలో పూజా కార్యక్రమం నిర్వహించి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 100 మంది రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బారాఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిలాస్పూర్ యూనివర్సిటీలో జేఈఈ సీటు సంపాదించిన గిరిజన విద్యార్థి సోనీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మోతీరామ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్తబాయి తండాకు చెందిన ధరావత్ నరసింహ నాయక్ చిన్న కుమార్తె ధరావత్ సోనీ జేఈఈ మెయిన్స్‌లో ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని విలాస్పూర్ యూనివర్సిటీలో సీట్ సంపాదించింది. తండాకు చెందిన దిరావత్ నరసింహ నాయక్ రోజు వారి కూలీ పని చేస్తూ నలుగురిని పిల్లల్ని ఉన్నత విద్యను చదివించారు. చిన్న కుమార్తె సోని బిలాస్పూర్ యూనివర్సిటీలో సీటు రావడం పట్ల తన తండ్రి చేసిన కృషికి ప్రతిఫలం అమ్మాయి సాధించిన ఘనత ఆ కుటుంబానికి అమ్మాయి అందించిన తొలి విజయం అని మండలం, తండాకు చెందిన ప్రజలందరూ హర్షాన్ని వ్యక్తం చేశారు. రాబోవు కాలంలో సోనీ ఉన్నత చదువులు చదివి పెద్ద ఉద్యోగాన్ని సంపాదించి జిల్లాకు, మండలానికి, తండాకు మంచి పేరును తీసుకురావాలని కోరుకున్నారు. గిరిజన అమ్మాయి సోనీ ఆదర్శంగా తీసుకొని మండల యువత అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.

## నవాబ్ పేట రిజర్వాయర్ నింపాలని 12న రౌండ్ టేబుల్ సమావేశం

గుండాల ప్రభాతవార్త:



దేవాదుల ఎత్తిపోతల వెంటనే ప్రారంభించి గోదావరి నదీజలాలతో జనగామ జిల్లాలోని నవాబుపేట రిజర్వాయర్ నింపాలని కోరుతూ గుండాలలో సోమవారం జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు. శనివారం గుండల మండల కంప్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

తుర్కపల్లి ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా కీసర మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బొల్లారం కవిత భర్తతో ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుండి వాసాలమర్రికి వస్తుండగా వెనక నుండి లారీ ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త, కుమారుడు, కుమార్తెకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహిళా మృతి చెందడంతో వాసాలమర్రి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వపరంగా నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరారు.

## రాజాపేటలో మహిళా బృందం సామూహిక పారాయణం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంట రజిత, బీర్ల భాగ్యలక్ష్మి, ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, పరమేశ్వరి, అనిత, బీర్ల రమ, ర్యాపాక వైష్ణవి, ఉప్పల స్వప్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విష్ణు సహస్రనామ మహిళా బృందం సభ్యులు చెప్పారు.

## ఎస్ఐకి ఘనంగా వీడ్కోలు

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌హెచ్ఓ వెంకట శీను రాచకొండ పోలీస్ కమిషనర్ బదిలీపై(వీఆర్ అటాచ్డ్, ఏహెచ్‌టియు) ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం సిఐ, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పూలమాలతో ఘనంగా వీడ్కోలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, కటకం బాలరాజు, ప్రశాంత్, ఎండీ.ఫయాజ్ తదితరులు నాయకులు శాలువాతో సత్కరించి వీడ్కోలు తెలిపారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం.అనిల్ కుమార్‌కు ఘనంగా స్వాగతం పలికారు.

## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సమక్షంలో పల్లె సంతోష్ జన్మదిన వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని శనివారం ఆలేరు మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూడి వెంకటరామిరెడ్డి, గొల్లపల్లి రామిరెడ్డి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు గజ్జెల రాజు, ఎర్రగోకుల రాజు, పిట్టల వెంకటేష్, మార్క శివ గౌడ్, వెంకటేష్ గౌడ్, మిట్ట కార్తీక్ గౌడ్, మోత్కూపల్లి బాలకృష్ణ, ఉచ్చంతల రవీందర్, పల్లె శివ గౌడ్, కటకం పృథ్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయాన్ని మరిచిన ప్రభుత్వాలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 10 ప్రభాతవార్త*



దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం ప్రభుత్వాలు మరిచాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిమట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ ఉపాధి సంక్షేమం- కనీస వేతనాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర మ్మలా సీతారామన్ కేవలం వ్యవసాయ రంగానికి రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించడంతోపాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి కేవలం రూ.36 వేల కోట్లు మాత్రమే కేటాయించడం అనా ్యయమన్నా రు. గత బడ్జెట్ కన్నా ఇది చాలా తక్కువన్నారు. ఉపాధి హామీకి రూ.2 లక్షల కోట్లు చెల్లించాల్సి ఉండగా అలా చేయలేదన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నామమాత్రపు కే టాయింపులే జరిగాయని విమర్శించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దూళిపాల ధనుంజయనాయుడు, పల్లె వెంకటరె డ్డి, శీలం శ్రీను, వట్టెపు సైదులు, జడ శ్రీను, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, పాశం వెంకటనారాయణ, గుండు సైదయ ్య, కాలంగి నర్సి ంహారావు, చింతకాయల మల్ల య్య, రమేష్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం ప్రారంబోత్సవం

*నేరేడుచర్ల ఆగష్టు 10 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో నూతనంగా నిరి ్మంచిన వి శ్రాంత ఉద్యోగుల సంఘం భవనాన్ని ఈనెల 11న ప్రారంభించనున్నట్లు వి శ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు చింతకుంట్లపూర్ణచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతుగంటి సత్యనారాయణలు శనివారం తెలిపారు. కొణతం గోపిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కొణతం కృష్ణారెడ్డి సం ధ్య దంపతులు అయ్యప్ప స్వామి ఆలయం వెనుక సంఘ భవన నిర్మాణానికి 125 చదరపు గజముల స్థలాని ్న విరాళంగా ఇవ్వగా నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవన ప్రారంభోత్స వానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతా ామయ్య, జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, నేరేడుచర్ల మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మార్కెట్ కమిటి చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, మున్సి పల్ వైస్ చైర్మన్ అలక సరిత, మారె ్కట్ కమిటి వైస్ చైర్మన్ సురేష్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.



# బిసి హక్కుల రోజు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 10 ప్రభాతవార్త*



ఈనెల 12న బిసి హక్కుల డిమాండ్‌తో సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే బిసి ధర్నాను జయప్రదం చేయాలని బిసి హక్కుల సాధన సమి తి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల ధనుంజయ ానాయుడు పిలుపునిచ్చారు. శనివారం హుజూర్‌నగర్‌లో సిపిఐ కార్యా లయంలో జరిగిన విలేకరుల సమా వేశంలో ఆ యన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా బిసి కులగణన చేపట్టాలని కోరారు. కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరారు. రూ.2 లక్షల కోట్లతో బిసి సంక్షేమ అభివృద్ధి కార ్యక్రమాల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బిసి స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రూ.20 వేల కోట్ల బడ్జెట్ బిసి సంక్షేమ ం కోసం, అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని కోరారు.

# విష జ్వరాలను అరికట్టేందుకు



# దోమలను నివారించాలి

*మేళ్లచెరువు ఆగష్టు 10 ప్రభాతవార్త*

మండలంలోని ఎర్రగట్టుతండాలో శనివారం వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్వర సర్వే, ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శిషేక్ మోసిన్ మాట్లాడుతూ గ్రామంలో విష జ్వరాలను అరికటే ్టందుకు, దోమలను పూర్తి స్థాయిలో నివారించే కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. అన్ని వీధులలోని మురికి కాలువల్లో

# క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయి

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 10 ప్రభాతవార్త*



క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని అందించడానికి తోడ్పడ తాయని బార్ అసోసి యేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి అన్నారు. శనివారం స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకొని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లకు నిర్వహి ాంచన ున్న క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ నిత్యం వృత్తిపరంగా ఒత్తిళ్లను ఎదుర్కొనే న్యాయవాదులు, సిబ ్బంది, పోలీసులు క్రీడల ద్వారా కాస ్త సంతోషంగా గడపాలని కోరారు. ఆటలలో గెలుపు ఓటములు సహజమన్నారు. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్స వం కార్యక్రమంలో భాగంగా విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల కార్యదర్శి గుగులోతు వెంకటేష్ నాయక్, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, జక్కుల నాగేశ్వరరావు, చెనగాని యాదగిరి, జయరామయ్య, వట్టికూటి అంజయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, బుడిగె నరేష్, ధూళిపాల శ్రీనివాసరావు, బానోతు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మురికీ నీటి వల్లనే అనేక వ్యాధులు

*మేళ్లచెరువు ఆగష్టు 10 ప్రభాతవార్త*



మండలంలోని వెల్లటూరు గ్రామంలో శనివారం జరిగిన ఇంటింటి జ్వర సర్వే, ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కొత్త ఉపేందర్ మాట్లాడుతూ మురికి నీరు నిల్వ ఉండటం వల్లనే వృద్ధి చెంది అనేక వ్యాధులు సంభవిస్తున్నాయని, ప్రతి నిత్యం మురికి కాలువల్లో, గుంతలలో, ఇంటిపరిసరాలలో, పశువుల కొట్టాల్లో, ఇంటి పరిసరాలలో మురికి నీరు తొలగించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార ్యక్రమాలలో వైద్య సిబ్బ ంది, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయితీ సిబ్బంది, సానిక ప్రజలు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# భక్తి శ్రద్ధలతో శ్రావణ శనివారం పూజలు

*నేరేడుచర్ల ఆగష్టు 10 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో భక్తి శ్రద్ధలతో శ్రావణ శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయపూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి ఆద్వర్యంలో శ్రావణమాసం మొదటి శనివారం శ్రీదేవి భూదేవి వెంకటేశ్వరస్వామివారి దేవతా విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన వెంకటేశ్వరస్వామిని భక్తులు అత్యదిక సంఖ్యలో దర్శించుకున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి వారు పర్యవేక్షించారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవల ఉత్సవం

*మేళ్లచెరువు ఆగష్టు 10 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయ ంలో శ్రావణ శనివారం సందర్భంగా పల్లకీ సేవల ఉత్స వం , శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, పంచామృత అభిషేకములు, దైవనామ సర్మణ భజనలు, గు డి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార ్యక్రమాలలో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చ క్రవర్తుల వెంకట ప్రసాదా చారు ్యలు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులకు సక్రమంగా అందించాలి

*మేళ్లచెరువు ఆగష్టు 10 ప్రభాతవార్త*



మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో శనివారం ఇటీవల నూతనంగా చేరిన గ్రామ పంచాయితీ కార్యదర్శి బండి రామకృష్ణను స్థానిక ప్రజలు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ముఖ్య నాయకులు మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను సక్రమంగా అందించే విదంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, వీరయ్య, నాగేంద్రబాబు, రాంరెడ్డి, శేఖర్‌తోపాటు గ్రామ ప్రజలు, వివిధ శాఖల సిబ ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల అటెండర్‌కు బదిలీ వీడ్కోలు సన్మానం



మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుధీర్ఘకాలం అటెండర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన ఎండి.ఫరీద్‌ను శనివారం కళాశాల ఆవరణలో షటిల్ క్లబ్ క్రీడాకారులు, పూర్వ విద్యార్థులు సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా బదిలీ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఫరీద్‌కు పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షెటిల్ క్లబ్ గౌరవాధ్యక్షులు, మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సుమారు మూడు దశాబ్దాల పాటు కళాశాల అటెండర్‌గా ఫరీదు అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించారని పేర్కొన్నారు. షెటిల్ క్లబ్ అధ్యక్షుడు వెలిమినేటి జహంగీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి మద్ది సోమేశ్వర్, కోశాధికారి బయ్యని నరసింహ, పూర్వ విద్యార్థులు, క్రీడాకరులు జినుక సైదులు, బరిగల రామచంద్రు, గణగాని నరసింహ, మర్రి అనిల్ కుమార్, కాపర్తి సైమన్, గంధమల్ల సుమన్, పోచం ఉపేందర్, అనబత్తుల వెంకన్న, మందుల కృష్ణ, శివ, చారి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పేరెంట్స్ కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ రమ సమక్షంలో పేరెంట్స్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండలంలోని చౌళ్ళరామారం గ్రామానికి చెందిన మందుల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా సిర్పంగి బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా డప్పు యాదగిరి, కార్యదర్శిగా కూరపాటి సుమలత, కమిటీ సభ్యులుగా సంజీవ, బీరయ్య, యాదగిరి, నరసింహ, జనార్ధన్ ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మందుల కిరణ్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురం వాసి దీవెల నిరంజన్‌రావుకు డాక్టరేట్

## హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు,యువజనులు

కామేపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన దీవెల నిరంజన్‌రావు డాక్టరేట్‌ను సంపాదించారు.అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే... స్కాలర్ నిరంజన్‌రావు ఐఐటీ ఢిల్లీ నుండి డాక్టరేట్ సంపాదించారు.విశేషమైన విజయంలో దీవెల రామనర్సయ్య కుమారుడు నిరంజన్‌రావు దీవెల ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ (ఐఐటీ) నుండి డాక్టరేట్ పొందారు.సంస్థ యొక్క 55వ,స్నాతకోత్సవం సందర్భంగా ఈ డిగ్రీని ప్రదానం చేశారు.డాక్టర్ నిరంజన్‌రావు డాక్టోరల్ వర్క్ టెక్నో ఎకనామిక్స్ ఆఫ్ రెన్యూవబుల్ ఎనర్జీ బెస్డ్ హైబ్రిడ్ సిస్టమ్స్ ఫర్ క మర్షియల్ అప్లి కేషన్స్ పై




వినియోగం, స్థిరత్వాన్ని ఏలా చేరుకుంటయనే దానిపై అతని పరిశోశనలు గణనీయమైన ప్రభావాన్ని చూపడానికి సిద్దంగా ఉన్నాయి.ఎ జర్నీ ఆఫ్ డెడికేషన్ ఈ అకాడమిక్ మైలురాయికి నిరంజన్‌రావు ప్రయాణం ఎడతెగని అంకితభావం కృషితో కూడుకున్నది.ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం రామకృష్ణాపురంలో పెరిగిన ఆయన ఎప్పుడూ చదువుపై మక్కువతో పాటు మార్పు తీసుకురావాలనే నిబద్ధతతో ముందుకు సాగుతున్నారు.అతని కుటుంబం నిరంతర మద్దతు ప్రేరణకు మూలం. బారతదేశంలోని అగ్రశ్రేణి ఇంజనీరింగ్ ఇన్సిట్యూట్‌లలో ఒకటి నుండి గ్రాడ్యుయేట్ చేయడం అంటే చిన్న విషయం కాదు.ఐఐటీ ఢిల్లీలోని కఠినమైన విద్యాపరమైన వాతావరణం, నిరంజన్ పట్టుదల కలిసి ఈ చెప్పుకోదగ్గ విజయానికి దారితీసింది.సైన్స్ అండ్ టెక్నాలజీకి గణనీయమైన కృషి చేయాలని కలలు కనే ఈ ప్రాంతంలోని అనేక మంది యువ ఔత్సాహికులకు అతని విజయగాధ ఒక ప్రేరణ.కమ్యూనిటీ ప్రైడ్ డాక్టర్ నిరంజన్ సాధించిన వార్త స్థానిక కమ్యూనిటీలో అపారమైన గర్వం, ఆనందాన్ని పొందింది అతని ఘనత కేవలం వ్యక్తిగత మైలురాయి మాత్రమే కాదు...ఈ ప్రాంతంలో ఉన్న సామర్థ్యానికి నిదర్శనం.యువ విద్యార్థులు, పండితులకు ఇలాంటి ఎత్తులను చేరుకోవాలని ఆ

దృష్టి సారి ంచా రు.ఇది నేటి ప్రపంచ ంలో వాతావ రణ మార్పు, ఇంధన స్థిరత వ్వంతో ముడిపడి ఉన్న ముఖ్యమైన అంశం.సౌర, గాలి బయోమాస్ వంటి వివిధ పునరుత్పాదక ఇంధన వనరులను ఆర్థికంగా లాభదాయకమైన పద్ధతిలో వాణిజ్య సంస్థల శక్తి డిమాండ్లను తీర్చడానికి రూపిందించబడిన హైబ్రిడ్ సిస్టమ్లలో ఏకీకరణపై అతని పరిశోధన ముఖ్యమైన అంతర్దృష్టులను అందిస్తుంది.

**- పరివర్తన పరిశోధన :**

డాక్టర్ నిరంరజన్ పరిశోధన వాణిజ్య సెట్టింగ్‌లలో పునర్పూదక ఇంధన పరిష్కారాలను అమలు చేయడంలో సాంకేతిక, ఆర్థిక సవాళ్ళను పరిష్కరిస్తుంది.వివిధ హైబ్రిడ్ సిస్టమ్ కాన్ఫిగరేషన్లను పరిశీలించడం ద్వారా అతని పని ఖర్చు ప్రయోజన నిష్పత్తులు, కార్యాచరణ సామర్థాల యొక్క సమగ్ర విశ్లేషణను అందిస్తుంది.ఇది మరీంత స్థిరమైన వ్యాపార పద్దతులకు మార్గం సుగమం చేస్తుంది.వ్యాపారాలు ఇంధన

**కాంక్షించే వారికి ఇది ఆశ ప్రేరణగా ఉపయోగపడుతుంది.**

– తీర్మానం :

డాక్టర్ నిరంజన్‌రావు దీవెల సాధించిన విజయం రామకృష్ణాపురంతో పాటు ఖమ్మం జిల్లా మొత్తానికి గర్వకారణం.పునరుత్పాదక శక్తిలో అతని పని స్థిరమైన భవిష్యత్తు కోసం వాగ్దానం చేయడమే కాకుండా ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో విద్యా, శాస్త్రీయ సాధనల ప్రాముఖ్యతను కూడా నొక్కి చెబుతుంది.సంఘం నిరంజన్‌ను అభినందిస్తుంది.పునరుత్పాదక ఇందన రంగంలో అతని భవిష్యత్ సహకారాల కోసం ఎదురుచూస్తోంది.దీవెల నిరంజన్‌రావుకు డాక్టరేట్ లభించడం పట్ల రామకృష్ణాపురం గ్రామస్తులతో పాటు, మండల వాసులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, రైతులు, యువజనులు పేరసాని సందీప్, బైరోజు శ్రీనివాసచారి తదితరులు శనివారం హర్షం వ్యక్తం చేశారు.

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# పీహెచ్‌సీలో పోస్టుమార్టం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిని, పోస్ట్ మార్టం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బయ్యని పిచ్చయ్య, స్థానిక బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడాకాల దయాకర్, నాయకులు గంజి రాములు, సరబోజు రవీంద్ర చారి, చెరుకు ఉప్పలయ్య, దొంతోజు సోమలింగం, బోడ భాస్కర్, గోడిశాల బాసయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిల్లలకు పలకలు పంపిణీ

తిరుమలగిరి ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారులు పేదల డాక్టరు చెరుకు సుధాకర్ లక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీలోని ఆదర్శనగర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు శనివారం పలకలను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు సావని సోమేష్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలను పంపిణీ చేయడం అభినందనీయమని, ప్రతి ఒక్కరు సేవ మార్గంలో ముందుకు రావాలని, పెద మధ్య తరగతి పిల్లలకోసం వారి చదువుల కోసం చెరుకు సుధాకర్ లక్ష్మి చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త బి.కవిత, అంగన్వాడీ ఆయా రాములమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మల్లికారుజన్ చిత్రపటానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఘన నివాళి

కొనిజర్ల, ఆగస్టు 10,, ప్రభాతవార్త :

మండలంఒలని పల్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు మాచర్ల మల్లికార్జున్ చిత్రపటానికి వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ శనివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ప్రథమ వర్ధంతిని వారి గృహంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ల రంగారావు, బి రాజా, కట్ల సంతోష్, కోసూరి శ్రీనివాసరావు, సూరంపల్లి రామారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు చట్టసవరణను ఇండి కూటమి వ్యతిరేకించడం హర్షణీయం

నార్కట్‌పల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని ఇండి కూటమి రాహుల్ గాంధి నేతృత్వంలో వ్యతిరేకించడం హర్షణీయమని ముస్లిం ఐక్య కార్యాచరణ సమైక్యవేదిక స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ముస్లిం సోదరులు తెలిపారు.శనివారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలైన నార్కట్‌పల్లి, అమ్మన బోలు, కట్టంగూరు, అక్కెనపల్లి, రామన్నపేట, ఐటిపాముల, ఏ.పి.లింగోటం, నకిరేకల్ తదితర గ్రామాలకు చెందిన మైనారిటీ సోదరులు నకిరేకల్‌లో శాసన సభ్యులు వేముల వీరేశంతో సమావేశమయి తమ తమ సమస్యలను విన్నవించుకున్నారు.వారి సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోని అధికారులతో మాట్లాడి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారంతా సంతోషాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎండి సర్వర్ అలీ, ఎండి కైసర్, ఎండి అమీన్, ఎండి



అక్రమ్ , నన్నే సాబ్, లతీఫ్ ఖాన్, సమీర్, మోబిన్, ఖాజా మోయినుద్దీన్, లాలు, సయ్యద్ బాషా, ఖాలిద్‌బాషా సహ దాదాపు 200 మంది నాయకులు, మాజి జడ్పీటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజి సర్పంచ్ నూకల శంకర్, మాజి ఎంపిటిసిలు సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా - లింగస్వామి

నార్కట్‌పల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త



తనపై నమ్మకంతో జిల్లా కమిటీలో పదవి బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమితులైన ఏర్పుల లింగస్వామి అన్నారు.తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు పెరిక ముని కుమార్, నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ తదితర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# ముద్ద శంబులింగేశ్వరునికి అభిషేకార్చనలు



నార్కట్‌పల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త మండలంలోని చిన్న నారాయణపురం సమీపంలో స్వయంభువుగా వెలిసి భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ ముద్ద శంభులింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం శనివారం సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన దోసపాటి రఘు గీత దంపతులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకార్చనలు నిర్వహించిన తమ కోరికలను తీర్చినందుకు గాను మొక్కులు తీర్చుకున్నారు.అదే విధంగా ఆలయ అభివృద్ధికి రూ.10,116/- అందజేశారు.వారిని ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు వారిని ఘనంగా సన్మానించగా ఆలయ అర్చకులు భైరోజు సైదాచార్యులు వేదాశీస్సులు అందజేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు సిగ విష్ణు, వేముల సత్తయ్య, కుందూరు మోహన్ రెడ్డి , భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వర స్వామి వారకళ్యాణం

చిల్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :

చిల్పూరు మండలకేంద్రంలో ప్రసిద్దిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి సన్నిధిలో శనివారం సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణంను నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు కళ్యాణాన్ని చూసేందుకు గాను వివిధ గ్రామాలు, పట్టణాలనుంచి అధికసంఖ్యలో హాజరై కన్నులార వీక్షించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు హైదరాబాద్ వాస్తవ్యులు ఎల్ల మోహన్‌రెడ్డి-వెంకట విజయలక్ష్మీ అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి పరామర్శ

నార్కట్‌పల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామ మాజి ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య మాతృమూర్తి అనారోగ్యంతో స్థానిక కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండగా మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# రైతుల సమస్య పరిష్కారమే రైతు పొలంబాట

బచ్చన్నపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :



రైతులు విద్యుత్ సమస్య పరిష్కారమే విద్యుత్‌శాఖ రైతు పొలంబాట అని విద్యుత్‌శాఖ డీఈ ఎం.లక్ష్మీనారాణరెడ్డి, ఏడీఈ డి.వేణుగోపాల్ అన్నారు. విద్యుత్‌శాఖ డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, ఏడీఈ డి.వేణుగోపాల్ సమక్షంలో బచ్చన్నపేట రైతులు ఎస్ఎస్7 ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వ్యవసాయ బావి మోటార్ల స్టార్టర్లకు 12మంది రైతులు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ప్రమాదాల నివారణకోసం తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి తెలియచేశారు. వ్యవసాయం బావి మోటారు స్టార్టర్లకు వాడాలని సూచించారు. ఏఈ రాజ్‌కుమార్, సబ్ ఇంజనీర్ అజయ్‌కుమార్, ఎస్ఎల్ఐ సారయ్య, లైన్‌మెన్‌లు జలంధర్‌రెడ్డి, రాములు, జెఎల్ఎంలు మహేష్, రాంబాబు, కట్టర్లు విలాస్, ప్రవీణ్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# విగత జీవులకు కొవ్వొత్తులతో నివాళి

నార్కట్‌పల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త



బంగ్లాదేశ్‌లో జరుగుతున్న గొడవలలో అభంశుభం తెలియని హిందువులను అతి కిరాతంగా మతద్వేశంతో హింసించడమే కాకుండా అక్కడి దేవాలయాలను ధ్వంసం చేస్తున్న నరరూప రాక్షస ముస్లింల ఆటలు కట్టించాలని కోరుతూ అక్కడి హిందువులకు సంఘీభావం తెలపడంతో పాటు గొడవలలో విగతజీవులైన అనేక మందికి కొవ్వొత్తులతో నివాళులు అర్పించి ర్యాలీ నిర్వహించారు మండల హిందూ సోదరులు.వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, అక్కడ అల్లర్లు సమసిపోవాలని వారు కోరుకున్నారు.



# తన భర్తకు ఏమైనా జరిగితే ఎమ్మెల్యే శ్రీహరిదే బాధ్యత

## - మాజీసర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి

చిల్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :

నియోజకవర్గ ఎమ్మెల్యే కడియంశ్రీహరి కొండా దంపతులను శ్రీపతిపల్లిలోని గ్రామంలో మొక్కులు తీర్చుకునేందుకు రావద్దని చేసిన ఆరోపణలపై స్థానిక మాజీ సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి ఆమె భర్త మనోజ్‌రెడ్డి ఎమ్మెల్యే శనివారం గ్రామానికి రాగా అడిగేందుకు వెళ్లడంతో పోలీసులు అడ్డుకున్న సంఘటనపట్ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సంఘటనకు సంబంధించి మాజీసర్పంచ్ ప్రత్యూషారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కొండా దంపతులు చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామ దేవతకు కొన్నిరోజుల క్రితం మొక్కుకొని కొండా సినిమాను తీశారని, ఆ సినిమా హిట్ కావడం వల్ల వారు రూ.7లక్షల విలువగల హారంతో అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు ఈనెల 9న గ్రామానికి వచ్చి మొక్కులు చెల్లిస్తామని స్థానిక గ్రామ మాజీసర్పంచ్ ప్రత్యూషారెడ్డి ఆమెభర్త మనోజ్‌రెడ్డికి తెలుపడం జరిగిందన్నారు. మూడునాలుగు రోజులకు నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొండా దంపతులు రావద్దన్నారని మనోజ్‌రెడ్డి సోషల్‌మీడియా ద్వారా గ్రామ ప్రజలకు తెలియచేశారని, దీంతో గ్రామ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణలు తలెత్తాయి. ఈవిషయమై గ్రామంలో ఒక కొలిక్కి రాకపోవడంతో నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం గ్రామానికి రావడంతో విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి, తన భర్త మనోజ్‌రెడ్డిలు కొండాదంపతులను ఎందుకు రావద్దన్నారని అడిగేందుకు గాను దుర్గమ్మ గుడివద్దకు వెళ్లి రోడ్డుపై మనోజ్‌రెడ్డి కూర్చోగా ఎస్ఐ నవీన్‌కుమార్ సిబ్బందితో కలిసి అతడిని స్టేషన్‌కు తరలించారు. అనంతరం మనోజ్‌రెడ్డి భార్య ప్రత్యూషరెడ్డి మాట్లాడుతూ గ్రామంకోసం గ్రామ అభివృద్ధికోసం మొక్కులు చెల్లించుకునేందుకు వస్తున్న వారిని అడ్డుకున్న విషయం అడగాడానికి వెళ్లిన మనోజ్‌రెడ్డిని అక్రమంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన భర్తపై కేసులు పెడుతున్నాడని ఆరోపించారు. మనోజ్‌రెడ్డికి ఏమైనా అయితే ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాధ్యత వహించాలని ప్రత్యూషారెడ్డి అన్నారు.

# సింగరాజుపల్లిలోని ఫర్టిలైజర్‌షాపులో చోరీ

దేవరుప్పుల, ఆగస్టు 10 ప్రభాతవార్త :



మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున ఫర్టిలైజర్ షాపులో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు దేవరుప్పుల ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. షాపు యజమాని ఫిర్యాదు మేరకు ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శ్రీమల్లికార్జున ఫర్టిలైజర్ షాపు వెనుకవైపు డోరు పగులకొట్టి కౌంటర్‌లోఓని రూ.20వేల నగదుతోపాటు రెండు సిసికెమెరాలు, రూటర్‌ను దొంగిలించారని, మొత్తం రూ.40వేలు దొంగిలించినట్లు తెలిపారు. ఈసంఘటనపై ఫర్టిలైజర్‌షాపు యజమాని చిర్ర రాజు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి సంఘటన స్థలానికి క్లూస్‌టీం ద్వారా ఫింగర్‌ప్రింట్స్ తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మండలంలోనే ప్రజావాణీ

బచ్చన్నపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :

ప్రతీ సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ఫణికిషోర్ అన్నారు. ఇకనుంచి ప్రనతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలు ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గిర్దావర్‌లు శ్రీనివాసరావు, మునావర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా మిషన్ పరివర్తన్

**మొదటి పేజీ తరువాయి :**

నల్గొండ జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా మిషన్ పరివర్తన్‌లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలో గల నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి దాదాపు 80 మంది గంజాయి సేవించి పట్టుబడిన యువకులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో గంజాయి సేవిస్తే ఆరోగ్యంపై పడే ప్రభావం, దాని వల్లనే కలిగే దుష్పరిణామాలు, నష్టాల గురించి డాక్టర్ సైకియాట్రిస్ట్ అనిల్‌చే జిల్లా పోలీసు కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్‌లో భాగంగా డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా జిల్లాను ఏర్పాటు చేయుటకు ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని గంజాయి విక్రయించిన సేవించిన అక్రమ రవాణా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ గంజాయి యుక్త వయసులో సేవించి దానికి అలవాటు పడి మీ యొక్క భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులపై బాధ్యత ఉందని



అన్నారు. ఒకసారి గంజాయి, డ్రగ్స్‌కి అలవాటు పడితే ఆర్థికంగా ఆరోగ్యంపై అనేక రకాలుగా ప్రభావం పడుతుందని అన్నారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి విక్రయించిన రవాణా చేసిన సేవించినట్లు తెలిస్తే వెంటనే డ్రగ్ కంట్రోల్ నంబర్ 8712670266 కు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పీ శివరాంరెడ్డి, నార్కట్‌పల్లి సిఐ నాగరాజు, ఆర్ఐ సంతోష్, ఎస్ఐలు నాగరాజు, ధర్మా, క్రాంతికుమార్, విష్ణు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక శబ్దం కలిగించే 80 ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు ధ్వంసం

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

సైలెన్సర్లు మార్పిడి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ప్రజలు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ ద్విచక్ర వాహనదారులు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్ పొల్యూషన్ చేస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులకు గురి చేస్తున్న దాదాపు 80 వాహనాల సైలెన్సర్లను అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ కూడలి నందు రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు గత కొద్ది రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మాడిఫైడ్ సైలెన్సర్లు గల 80 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటి నుండి సైలెన్సర్లు తీసేసి క్లాక్ టవర్ కూడలి నందు రోడ్డు రోలర్‌తో తొక్కిస్తూ ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని సైలెన్సర్లను ఏలాంటి మార్పిడి చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తిరిగి మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించినట్లయితే అట్టి వాహనదారుల లైసెన్స్ రద్దు చేసి అట్టి వాహనాన్ని సీజ్ చేయుంచడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర



వాహనదారులు కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతూ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణానికి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించగలరని అన్నారు. ఎవరైనా అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లు మార్పిడి చేస్తే సంబంధిత పోలీసు అధికారులకు తెలపగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి, ట్రాఫిక్ సిఐ క్రాంతి, 2 టౌన్ సిఐ డానియల్, 1 టౌన్ సిఐ రాజశేఖర్‌రెడ్డి, 2 టౌన్ ఎస్ఐ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పారిశుద్ధ్యంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి

**- డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ నిరంజన్**

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 10 ప్రభాతవార్త*

పరిసరాల పారిశుద్ధ్యంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ నిరంజన్ అన్నారు. శనివారం గోపాలపురం గ్రామంలో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌ను ఆయన సందర్శించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ దోమల నివారణ, డ్రై డే పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రజలు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని, కూలర్లు, టైర్లు, తొట్లలో, ఓవర్ హెడ్ ట్యాంకుల్లో దోమలు వృద్ధి చెందుతాయని తప్పనిసరిగా వాటిపై మూతలను అమర్చాలని, ప్రతి ఒక్కరు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. ప్రజలు దోమతెరలు వాడటం, శరీరాన్ని పూర్తి_గా కప్పేవిధంగా దుస్తు_లు ధరించడం, ఒడోమస్, జెట్





కాయిల్ ్స వాడటం వలన దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్ట వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణి, సిహెచ్‌వో పద్మ, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, ఝాన్సీ, ఆశ కార్యకర్తలు యశోద, విజయ, నాగేం ద్ర, జానకి, వీరనాగమ్మ, సత్యవతి పాల్గొన్నారు

# స్టేట్ ఫైనాన్స్ అసిస్టెన్స్ నుండి పలువురికి చెక్కుల పంపిణీ

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో తెలంగాణ స్టేట్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ నుండి శనివారం యాదాద్రి బువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి జిల్లాకు చెందిన పలువురికి చెక్కుల పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళితే మహమ్మద్ జావేద్ ఆలేరు పట్టణ రామ్ శివాజీ నగర్ నివాసికి(60,000), మోత్కూర్ మండల్ రాగా బావి గ్రామస్తులు కే.వినోద్‌కి(27,000) పోచంపల్లి మండల్ దోతిగూడెం గ్రామస్తులు నాగరాజుకి(60,000), చౌటుప్పల్ మండల్ లింగారెడ్డిగూడెం మల్లారెడ్డికి(19,000), వైద్య సహాయ నిమిత్తం జిల్లా అధ్యక్షులు పాశం




భాస్కర్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్త, జిల్లా కార్యదర్శి వైజయంతి, జిల్లా అధికార ప్రతినిధి ఆకుతోట రామకృష్ణ, మోత్కూర్ మండలం బీజేపీ ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం, పిన్నింటి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులతో కిటకిటలాడిన నాగార్జునసాగర్

**మొదటి పేజీ తరువాయి :**



నాగార్జునసాగర్‌కు భారీగా తరలివచ్చిన పర్యాటకులకు భద్రత పరిరక్షణ అంతా పోలీస్ యంత్రాంగమే చేపడుతుండడం హర్షివచదగ్గ విషయం. పర్యాటకులకు కావాల్సిన కనీస సౌకర్యాలను, రెవెన్యూ, మున్సిపల్, వైద్యశాఖ అధికారులు ఏర్పాటు చేయలేదు. అత్యవసర పరిస్థితిలో పర్యాటకులకు ఇబ్బంది తలెత్తినప్పుడు అత్యవసర సేవలు అందించడానికి అంబులెన్స్ కానీ మెడికల్ క్యాంపును కానీ వైద్య శాఖ వారు ఏర్పాటు చేయలేదు. మున్సిపల్ రెవెన్యూ శాఖ వారు వచ్చిన పర్యాటకులకు కనీసం మంచినీరు కానీ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. వచ్చిన పర్యాటకులు మహిళలు మల విసర్జన బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రేపు ఆదివారం కావడంతో ఇంకా ఎక్కువ మంది సాగర్‌కు పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి కావాల్సిన వసతులు కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఆగష్టు 10 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనా భాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనే యాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను అరికట్టడంలో అందరూ భాగస్వాములు కావాలి

**...ఎస్ఐ రవీందర్**

*పెన్‌పహాడ్,10ఆగష్టు,ప్రభాతవార్త:*

మండలంలో గంజాయి, గుట్కాలను అరికట్టేందుకు గ్రామాలలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని ఎస్ఐ పెరక రవీందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అక్రమంగా గంజాయి, గుట్కాలు రవాణ చేస్తే కఠిన చర్యలు తప్పవని ప్రజలకు సూచించారు. ఇటీవలసైబర్ నేరాలు పెరిగి పోయాయని, రైతులకు వచ్చిన రుణమాఫీలో అనేకమంది సైబర్ నేరాలకు గురవుతున్నారని,వాటికి గురైనవారు 1930 నెంబర్ ఫోన్ చేయాలన్నారు.వెంటనే వారిని గుర్తించడం జరుగుతుందని తెలిపారు.గ్రామాలలో అవగాహన లేమితో ఇలాంటివాటికి గురై ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో గంజాయి,గుట్కా,సైబర్ నేరాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.గంజాయి, గుట్కా తదితర మాదక ద్రవ్యాలు వాడినా ,రవాణాకు పాల్పడినవారి వివరాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ,వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.వాహనాదారులు సరైన అనుమతి పత్రాలు వెంట ఉంచుకోవాలని, నెంబర్ ప్లేట్‌లేని వాహనాలను నడ పకూడదని తెలిపారు. నూతనంగా ప్రవేశపెట్టిన చట్టాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచి ంచారు.ఈ కార్య క్రమంలో హెడ్ కాని స్టేబుల్ మురళి ధర్‌రెడ్డి, సిబ్బంది లింగరాజు, రమేష్ పాల్గొన్నారు.

